

# మన జనప్రగతి

జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక

MJP NEWS TELUGU

సంపుటి : 6 | సంచిక : 213 | పేజీలు : 9 | వెల : రూ.2/- | 26-04-2024 | వైఎస్సార్ కడప

Circulated by Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


## ప్రైవేట్ ఆస్తిని సమాజ వనరుగా భావించవచ్చా? సుప్రీంకోర్టు సంచలన తీర్పు

న్యూ ఢిల్లీ మన జనప్రగతి ఏప్రిల్ 25:- ప్రైవేటు ఆస్తిని సమాజ వనరుగా పరిగణించవచ్చని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రయివేట్ ఆస్తిని ఉమ్మడి ప్రయోజనం కోసం స్వాధీనం చేసుకోకూడదన్న వాదన ప్రమాదకరమవుతుందని వ్యాఖ్యానించింది. సమాజ సంక్షేమం కోసం సంపద పునఃపంపిణీ జరగాలని ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని తొమ్మిది మంది సభ్యుల విస్తృత ధర్మాసనం బుధవారం సంచలన తీర్పు వెలువరించింది. ప్రయివేట్ వ్యక్తుల ఆస్తులను సమాజ వనరులుగా పరిగణించొచ్చా అన్న అంశంపై రాజ్యాంగ ధర్మాసనం విచారణ చేపట్టింది.ధర్మాసనం ఎదుట



ముంబయిలోని ప్రాపర్టీ ఓనర్స్ అసోసియేషన్ (పీవోఏ) సహా పలువురు కక్షిదారుల తరఫు లాయర్లు వాదనలు వినిపించారు. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలను ప్రస్తావించిన (39 (బి), 31 (సి) ఆర్టికల్‌ను సాకుగా చూపుతూ ప్రభుత్వ అధికారులు ప్రైవేటు ఆస్తులను స్వాధీనం చేసుకోజాలరని వాదించారు. అయితే, ఈ వాదనలతో విభేదించిన ధర్మాసనం.. ఇలాంటి అభిప్రాయం చాలా ప్రమాదకరమని పేర్కొంది. ప్రభుత్వ వనరులను మాత్రమే సమాజ వనరుగా పరిగణించాలనడం సరికాదని వ్యాఖ్యానించింది. "ప్రభుత్వ వనరులను మాత్రమే సమాజ వనరులుగా పరిగణించాలనడం సరికాదు.. ఇలాంటి అభిప్రాయం ప్రమాదకరం. ఉదాహరణకు.. ఆర్టికల్ 39 (బి) కింద గనులు, ప్రైవేటు అడవులకు ప్రభుత్వ విధానాలు వర్తించవు.. అందువల్ల దాని విషయంలో ప్రభుత్వం జోక్యంచేసుకోజాలదు అనడం తగదు' అని సూచించింది. రాజ్యాంగాన్ని రూపొందించినప్పుడు ఉన్న సామాజిక స్థితిగతులను ధర్మాసనం ప్రస్తావించింది.'సమాజంలో పరివర్తన తీసుకురావాలన్నది రాజ్యాంగం ఉద్దేశం. ఒక ఆస్తి ప్రైవేటు

2..

## సీఎం అయితే మాకేంటి..

న్యూ ఢిల్లీ మన జనప్రగతి ఏప్రిల్ 25:- ఢిల్లీ లిక్కర్ కుంభకోణంతో ముడిపడిన మనీల్యాండరింగ్ కేసులో తనను అరెస్టు చేయడాన్ని సవాలు చేస్తూ ముఖ్యమంత్రి




అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఎన్?ఫోర్స్?మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసింది. కేజ్రీవాల్ పెద్ద ఎత్తున సాక్ష్యాధారాల ట్యాంపరింగ్‌కు పాల్పడ్డారని ఆరోపించింది. కుంభకోణం జరిగిన టైంలో ఏకంగా 173 సెల్ ఫోన్స్ ధ్వంసం చేయడంతో పాటు ఆధారాలను ధ్వంసం చేశారని కేంద్ర దర్యాప్తు సంస్థ తెలిపింది. కేజ్రీవాల్ కు ఏకంగా తొమ్మిది సార్లు నోటీసులు పంపినప్పటికీ ఆయన విచారణకు రాలేదని ఈడీ పేర్కొనింది. సమన్లను

2..

## మోడీ, రాహుల్‌లకు ఎన్నికల సంఘం నోటీసులు

న్యూ ఢిల్లీ జనప్రగతి ఏప్రిల్ 25:- ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీలకు ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేసింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని ఆరోపించిన నేపథ్యంలో ఈసీ విచారణ చేపట్టింది. మతం, కులం, వర్గం లేదా భాష ప్రాతిపదికన ఆయన విద్వేషం, విభజన సృష్టిస్తున్నారని బీజేపీ, కాంగ్రెస్‌లు ఆరోపించాయి. కమిషన్ ఏప్రిల్ 29 ఉదయం 11 గంటలలోపు సమాధానం కోరింది.ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రాహుల్‌గాంధీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా నుంచి ఎన్నికల సంఘం సమాధానాలు కోరింది. మోడీ, రాహుల్ ప్రసంగాలపై వచ్చిన ఫిర్యాదులపై కమిషన్ ఈ నోటీసులు పంపింది. ఈ ఫిర్యాదులలో ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని ఆరోపించారు. మతం, కులం, వర్గం, భాషల ప్రాతిపదికన ప్రజల మధ్య విద్వేషాలు, చీలికలు పెంచేలా ఈ నేతలు పనిచేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 77 ప్రకారం రెండు పార్టీల అధ్యక్షులకు ఎన్నికల సంఘం నోటీసులు పంపింది. ప్రాథమికంగా, స్టార్ క్యాంపెయినర్ల




సైన్యాన్ని రంగంలోకి దింపడానికి పార్టీ అధ్యక్షులను కమిషన్ బాధ్యులను చేసింది. రాజకీయ పార్టీలు తమ అభ్యర్థుల చర్యలకు తొలి బాధ్యత వహించాలని ఇరు పార్టీల అధ్యక్షులకు సూచించారు. ముఖ్యంగా స్టార్ క్యాంపెయినర్ల విషయంలో.. ఉన్నత పదవుల్లో ఉన్న వ్యక్తుల ఎన్నికల ప్రసంగాల ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుంది.

ఇటీవల, రాజస్థాన్‌లోని బన్స్వారాలో ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తూ, ప్రధాని నరేంద్ర మోడీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, చొరబాటుదారులకు, ఎక్కువ

2..

## పులివెందుల అంటే నమ్మకం.. ధైర్యం.. నా ప్రాణం వైఎస్ జగన్

పులివెందుల మన జనప్రగతి ఏప్రిల్ 25:- నా పులివెందుల నా సొంత గడ్డ నా ప్రాణానికి ప్రాణం పులివెందుల అంటే నమ్మకం ధైర్యం పులివెందుల అంటే ఒక అభివృద్ధి, ఒక సక్సెస్ స్టోరీ కరువు ప్రాంతమైన పులివెందులకు కృష్ణానది నీళ్లు తెచ్చాం అంటూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి పేర్కొన్నారు గురువారం పులివెందులలో నామినేషన్



వేయబోతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్ పులివెందుల సీఎస్ఐ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా వైఎస్ వివేకానంద రెడ్డి హత్యపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వివేకాను ఎవరు చంపించారో జిల్లా ప్రజలకు తెలుసు అంటూ జగన్ పేర్కొన్నారు వివేకాను చంపిన నిందితుడికి మద్ధతిస్తుంది ఎవరు? వివేకాకు రెండో భార్య ఉన్నది వాస్తవం కాదా? అవినాష్‌రెడ్డి లేవనెత్తిన ప్రశ్నలు సహేతుకమే కదా? అవినాష్‌రెడ్డి ఏ తప్పు చేయలేదు అవినాష్‌రెడ్డి జీవితాన్ని నాశనం చేయడానికి కుట్ర చేస్తున్నారు వైఎస్ అవినాష్ ఏ తప్పూ

2..

## పాట్నాలోని పాల్ హోటల్‌లో భారీ మంటలు

బీహార్ మన జనప్రగతి ఏప్రిల్ 25:- బీహార్ రాజధాని పాట్నాలోని రైల్వే జంక్షన్ ఎదురుగా ఉన్న పాల్ హోటల్ భవనంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. గురువారం ఉదయం 10.30 గంటల ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరిగింది. మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక దళం వాహనాలు అక్కడికక్కడే ఉన్నాయి. భవనం మొత్తం మంటలు మరియు పొగతో చుట్టుముట్టింది. ఈ



ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. అదే సమయంలో హోటల్ పైకప్పుపై ఇద్దరు ఉద్యోగులు ఇరుక్కుపోయారు. మంటల కారణంగా ఆ ప్రాంతంలో గందరగోళం నెలకొంది. హోటల్ ముందున్న బ్రిడ్జిపై వాహనాల రద్దీ నెలకొంది. మంటలు చాలా భయంకరంగా ఉన్నాయి, దానిని ఆర్పడానికి అగ్నిమాపక దళ సిబ్బంది ఏర్పాట్లు సరిపోలేదు. ఘటనా స్థలంలో పెద్ద సంఖ్యలో పోలీసులు ఉన్నారు. హోటల్ సమీపంలోని భవనానికి మంటలు వ్యాపించే ప్రమాదం ఉంది. హోటల్‌లో చిక్కుకున్న పలువురిని రక్షించారు.

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి..
తెలుగు దినపత్రిక
26 -04-2024

# సుప్రీంకోర్టు సంచలన తీర్పు

వ్యక్తుల చేతిలోకి వెళ్లాక దానికి ఆర్టికల్ 39 (బి) వర్తించదని చెప్పలేం. సమాజానికి సంక్షేమ చర్యలు అవసరం.. అందువల్ల సంపద పునఃపంపిణీ జరగాల్సిన అవసరం ఉంది' అని తెలిపింది. ఈ సందర్భంగా జమీందారీ వ్యవస్థ రద్దును ప్రధాన న్యాయమూర్తి జస్టిస్



డీవై చంద్రచూడ్ ప్రస్తావించారు.'సోషలిస్ట్ భావన ప్రకారం అనేది సమాజానికి సంబంధించింది...ఏదీ వ్యక్తికి ప్రత్యేకమైనది కాదు. సమాజానికి ఆస్తి అంతా ఉమ్మడి. సోషలిజం దృక్పథం ఇదే.. మరి ఆ తత్వం ఏమిటి? మన తత్వం ఆస్తిని మనం విశ్వసించేదిగా పరిగణిస్తుంది.

ప్రయివేటు ఆస్తి లేదన్న సోషలిస్టు నమూనాను మనం అనుసరించడం లేదు..కానీ, మీకు తెలుసా మన ఆస్తి భావన పెట్టుబడిదారీ దృక్పథం లేదా సోషలిస్టు దృక్పథం కంటే చాలా భిన్నమైన, చాలా సూక్ష్మమైన మార్పుకు గురైంది' అని అన్నారు.'కుటుంబంలోని తరువాతి తరాల వారికి అందజేయడానికి ఆస్తులను కూడబెడతాం.. కానీ విస్తృతంగా ఆ ఆస్తిని సమాజానికి నమ్మకంగా ఉంచుతాం... ఇది స్థిరమైన అభివృద్ధి భావన... నేటి తరంగా ఈ రోజు మనకు ఉన్న ఆస్తి మన సమాజ భవిష్యత్తు కోసం విశ్వసిస్తున్నాం... దానినే మీరు తరతరాలుగా వచ్చిన ఆస్తి అంటారు' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది.శిథిలావస్థలో ఉన్న భవనాలను స్వాధీనం చేసుకోవడానికి అధికారులకు వీలు కల్పించే మహారాష్ట్ర చట్టం చెల్లుబాటు అవుతుందా? లేదా? అన్నది పూర్తిగా భిన్నమైన అంశమని, దానిపై విడిగా ఉత్తర్వులిస్తామని ధర్మాసనం స్పష్టంచేసింది. జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనంలో జస్టిస్ హృషికేశ్ రాయ్, జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ సుధాన్షు ధూలియా, జస్టిస్ జేబీ పర్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ రాజేశ్ బిందాల్, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మ, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసిహ్ సభ్యులుగా ఉన్నారు.

# సీఎం అయితే మాకేంటి

పదేపదే దాట వేశారు.. ఇదే సమయంలో అరెస్ట్ నుంచి రక్షణను ఇవ్వలేమని ఢిల్లీ హైకోర్టు కూడా తేల్చిచెప్పడంతో కేజ్రీవాల్ ను అరెస్ట్ చేశామని ఈడీ తెలిపింది. ఢిల్లీ హైకోర్టు డివిజన్ బెంచ్ నుంచి కేజ్రీవాల్‌కు రిలీఫ్ దొరకలేదు అందుకే అతడి ఇంట్లో సోదాలు నిర్వహించిన తర్వాత అరెస్ట్ చేశామని కౌంటర్ అఫిడవిట్‌లో ఈడీ వివరించింది.



లోక్‌సభ ఎన్నికల సమయంలో అరెస్ట్ చేశారనే ఆరోపణలకు కౌంటర్ ఇస్తూ%ా% నిందితుడి స్థాయితో తమకు సంబంధం లేదు, సాక్ష్యాలను ఆధారంగా మాత్రమే చర్యలు తీసుకున్నామని వెల్లడించింది. నేరారోపణలు ఉన్న రాజకీయ నాయకులకు అరెస్టు నుంచి మినహాయింపు ఇస్తే ఎన్నికల ప్రక్రియ సమగ్రతను దెబ్బ తీసినట్టేనని ఈడీ కామెంట్స్ చేసింది. ఆధారాలను బట్టి ఒక వ్యక్తిని అరెస్టు చేయడం స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల భావనను ఉల్లంఘించినట్టు కాదని చెప్పింది. కేజ్రీవాల్ వాదనతో ఏకీభవిస్తే నేరస్థులైన రాజకీయ నాయకులకు అరెస్టుల నుంచి మినహాయింపు లభిస్తుందని అనే భావన వస్తుందని ఈడీ చెప్పుకొచ్చింది. అయితే, ఈడీ కౌంటర్ అఫిడవిట్‌లోని అంశాలను ఆమ్ ఆద్మీ పార్టీ తిరస్కరించింది. దర్యాప్తు సంస్థ అన్నీ అబద్ధాలే చెబుతోందని ఆగ్రహం వ్యక్తం చేసింది. అరవింద్ కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా ఎలాంటి ఆధారాలు లేవని.. బీజేపీ రాజకీయ విభాగంగా ఈడీ మారిపోయి.. అబద్ధాలు చెప్పే యంత్రంగా ఈడీ తయారయ్యిందని ఆప్ విమర్శలు చేసింది.

# ఆ మార్గంలో జర్నీ చేసేవారికి టీఎస్ఆర్టీసీ బంపరాఫర్

హైదారాబాద్ మన జనప్రగతి ఏప్రిల్ 25:- హైదరాబాద్-బెంగళూరు మార్గంలో వెళ్లే బస్సుల్లో వెళ్లే వారికి టీఎస్ఆర్టీసీ గుడ్‌న్యూస్ చెప్పింది. ఆ మార్గంలో ముందస్తు రిజర్వేషన్ చేసుకునే ప్రయాణికులకు తిరుగు ప్రయణంపై 10 శాతం రాయితీని ప్రకటించింది. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు వెళ్లే అన్ని హైఎండ్ సర్వీసుల్లోనూ ఈ రాయితీ వర్తిస్తుందని సంస్థ ఎండీ సజ్జనార్ వెల్లడించారు. ఈ రూట్లలో వెళ్లే




ప్రయాణికులు 10 శాతం రాయితీని వినియోగించుకుని, టీఎస్ఆర్టీసీ బస్సుల్లో క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు.ఇక క్రికెట్ అభిమానలకు కూడా టీఎస్ఆర్టీసీ గుడ్‌న్యూస్ చెప్పింది. హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో సన్ రైజర్స్ హైదరాబాద్-రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య నేడు మ్యాచ్ జరగనుంది. మ్యాచ్‌ను వీక్షించేందుకు ఉప్పల్ స్టేడియానికి చేరుకోవటానికి బస్సులు ఏర్పాటు చేసింది. ‘ వీ ం కో స్ ఎ ే ం హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల నుంచి క్రికెట్ స్టేడియానికి 60 ప్రత్యేక బస్సులను సంస్థ ఏర్పాటు చేసింది. ఆర్టీసీ బస్సుల్లో వెళ్తే ట్రాఫిక్ తిప్పలు ఉండవు. సొంత వాహనాల్లో వెళ్తే పార్కింగ్ ఇబ్బందులుంటాయి. కావున ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించండి. క్షేమంగా స్టేడియానికి చేరుకుని మ్యాచ్‌ని వీక్షించండి.' అని సజ్జనార్ ట్వీట్ చేశారు.ఇక ఉప్పల్ ఐపీఎల్ మ్యాచ్ కోసం హైదరాబాద్ మెట్రో కూడా ట్రైన్ సేవల్ని పొడిగించింది. మ్యాచ్ జరిగే రూట్‌లో అర్ధరాత్రి వరకు సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పింది. క్రికెట్ ప్రయాణికులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని హైదరాబాద్ మెట్రో ప్రకటన రిలీజ్ చేసింది.

# మోడీ, రాహుల్‌లకు




మంది పిల్లలు ఉన్నవారికి దేశ సంపదను పంచవచ్చని అన్నారు. ప్రధాని మోడీ ఈ ప్రకటన తర్వాత కాంగ్రెస్‌పై దాడి జరిగింది. ప్రధాని హిందువులు, ముస్లింలను విభజించడం మొదలుపెట్టారని ఆయన అన్నారు. ఇదే సమయంలో ఎన్నికల కమిషన్ ఈ అంశంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రాహుల్ గాంధీపై బీజేపీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు

దేశంలో పెరుగుతున్న పేదరికంపై కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ తప్పుడు వాదనలు చేస్తున్నారని బీజేపీ సోమవారం ఆరోపించింది. ఆయనపై "కఠిన చర్యలు" తీసుకోవాలని ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేసింది. ఎన్నికల కమీషన్‌లో ఫిర్యాదు చేస్తున్నప్పుడు, ఎన్నికల వాతావరణాన్ని చెడగొట్టడానికి గాంధీ దేశాన్ని భాష, ప్రాంతం ఆధారంగా ఉత్తర-దక్షిణాలుగా విభజించారని కాషాయ పార్టీ ఆరోపించింది.

# పులివెందుల అంటే నమ్మకం.. ధైర్యం..

చేయలేదని నమ్ముతున్నా వైఎస్ఆర్ పేరు చెరిపేసే కుట్ర జరగుతుందంటూ జగన్ పేర్కొన్నారు. మంచి చేయడం మన కల్చర్ మాట ఇస్తే మడమ తిప్పడన్న నమ్మకాన్ని నిలబెట్టింది పులివెందుల బిడ్డలే అంటూ జగన్ పేర్కొన్నారు మంచి చేయడం మన కల్చర్ మంచి మనసు మన కల్చర్ మాట తప్పకపోవడం మన కల్చర్ మనం మంచి చేసేవాళ్లం కాబట్టే వైఎస్సార్, జగన్‌ను అభిమానించేవాళ్లు ప్రతి గ్రామంలో ఉన్నారు అంటూ పేర్కొన్నారు ఓ దత్తపుత్రుడు, ఓ వదినమ్మ కుట్రలను మీరంతా చూస్తున్నారు కదా అంటూ పరోక్షంగా పవన్ కల్యాణ్ పురంధేశ్వరిపై ఫైర్ అయ్యారు.



## వైఎస్ఆర్ వారసులు అంటూ కుట్రలు

వైఎస్ఆర్ వారసులం అంటూ వస్తున్న వారి కుట్రలు చూస్తున్నామంటూ జగన్ పేర్కొన్నారు. ఆ మహానేతకు ఎవరు వారసులనేది చెప్పాల్సింది ప్రజలు కాదా వైఎస్ఆర్ చనిపోయాక ఆయన కుటుంబం మీద కుట్రలు చేసింది ఎవరు? వైఎస్ఆర్ పేరును ఎఫ్ఐఆర్‌లో చేర్చింది ఎవరు? వైఎస్ఆర్ అనే పేరు లేకుండా చేయాలని కోరుకుంటున్నది ఎవరు? అంటూ జగన్ ప్రశ్నించారు. మన శత్రువులతో కలిసి వారి పార్టీలో చేరిపోయిన వాళ్లా వైఎస్ఆర్ వారసులు పసుపు చీర కట్టుకుని వారి ఇళ్లకు వెళ్లి వారి కుట్రలో భాగమవుతున్న వీళ్లా వైఎస్ఆర్ వారసులు అంటూ పరోక్షంగా షర్మిలపై ఆగ్రహం వ్యక్తంచేశారు. వైఎస్ఆర్ విగ్రహాలను ముక్కలు చేస్తామన్న వాళ్లతో చేతులు కలిపిన వాళ్లా వారసులు మీ బిడ్డ ఒక్కడి మీదకు ఇంత మంది కలిసి వస్తున్నారు రాజకీయాలకు ఏ స్థాయిలో పడిపోయాయో చూడండి అంటూ అన్నారు.


వైయస్సార్ ఎవరితో పోరాటం చేశారో యుద్ధం చేశారో వారితో చేతులు కలిపిన వాళ్లా వైయస్సార్ వారసులా..? అని ప్రశ్నించారు సీఎం జగన్

## చిన్నాన్నకు రెండో పెళ్లి అయింది వాస్తవం

వివేకాను చంపిన హంతకుడికి ఎవరు మద్దతు ఇస్తున్నారో మీరంతా చూస్తున్నారు వివేకాను ఓడించిన వారితోనే చెట్టాపట్టాలేసుకుని తిరుగుతున్నారంటే అర్థమేంటి..? అంటూ జగన్ ప్రశ్నించారు. చిన్నాన్నకు రెండో పెళ్లి అయింది వాస్తవం సంతానం ఉన్నది వాస్తవం చిన్నాన్నను ఓడించిన వారిని గెలిపించమనడం కంటే దిగజారుడు ఏముంటుందంటూ జగన్ పేర్కొన్నారు. వైఎస్ఆర్ పేరు కనపడకుండా ప్రయత్నిస్తున్న వారికి ఓటువేస్తే మన ఓట్లు చీలిస్తే వచ్చే లాభం బాబుకు, బీజేపీ కూటమికి కాదా అంటూ జగన్ అన్నారు. కడప గడ్డమీద ఎవరికి ప్రేమ ఉందనేది మీరంతా గమనించాలి వైఎస్ఆర్ పేరు చిరస్థాయిగా నిలిచిపోవాలని ఆరాటపడుతున్నదెవరో ఆలోచన చెయ్యండి వైఎస్ఆర్ పేరు లేకుండా చేయాలని కుట్రలు చేస్తున్నది ఎవరో గమనించండి అంటూ పేర్కొన్నారు.

# పెన్నా నగర్ లో టిడిపి నుండి వైసిపి లో చేరిన మజీద్

ప్రొద్దుటూరు, మన జనప్రగతి ఏప్రిల్ 25:- మండలంలోని సోములవారిపల్లి పంచాయతీలో గురువారం టిడిపి సీనియర్ లీడర్ మజీద్ ఆయన వర్గీయులు దాదాపు ముప్పై కుటుంబాలు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిపి శేఖర్ యాదవ్, వైస్ ఛైర్మన్ బంగారు రెడ్డి ఆయన, ఆయన వర్గీయులను పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపిపి, వైస్ ఛైర్మన్ మాట్లాడుతూ ప్రొద్దుటూరులో ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ టిడిపి ఖాళీ అవుతూ వెళ్తోందని, అంటే వరద ఓటమి ముందే ఖరారు అయినట్లుగా తెలిసిందేమో టిడిపి నేతలు ఒక్కొక్కరు ఆ పార్టీని వీడి వైసిపి చెంత చేరుతున్నారని వివరించారు. సోములవారి పల్లె పంచాయతీలోని పెన్నా నగర్ లో టిడిపి సీనియర్ నేత మజీద్ మరియు ఆయన అనుచిత వర్గం బందు మిత్రులు పార్టీలోకి రావడం ఆనందకరమన్నారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అభివృద్ధి, జగనన్న సంక్షేమం వీటికి ఆకర్షితులమై మరొకసారి ఆయనను గెలిపించుకుందుకే పార్టీలో చేరుతున్నట్లు, అహర్నిశలు కృషి చేస్తామని మంచి మెజారిటీ తెప్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్ణారెడ్డి, సెల్ సుబ్బయ్య, ఎంపిటిసి బోస్ మరికొందరు వైఎస్ఆర్ సీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.



# చెప్పలేని విధంగా వ్యక్తిత్వ హననం, నిందలు

# సీఎం జగన్‌కు వివేకా భార్య సౌభాగ్యమ్మ లేఖ

సీఎం జగన్‌కు వివేకా భార్య సౌభాగ్యమ్మ లేఖ

విజయవాడమనజనప్రగతిఏప్రిల్25:– ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మాజీ మంత్రి వైఎస్ వివేకా సతీమణి సౌభాగ్యమ్మ బహిరంగ లేఖ రాశారు. న్యాయం కోసం పోరాటం చేస్తున్నవారిపై నిందలు వేస్తూ హేళన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వివేకా హత్యకు కారణమైన వారికి మళ్లీ ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వడంతో పాటు రక్షణ కల్పిస్తున్నారని విమర్శించారు. చెప్పలేని విధంగా వ్యక్తిత్వ హననం చేయించడం తగునా అంటూ ప్రశ్నించారు. 'నిన్ను సీఎంగా చూడాలని ఎంతో తపించిన చిన్నాన్నకే ఇలా జరిగింది' అంటూ లేఖలో ప్రస్తావించారు. 2009లో జగన్ తన తండ్రిని కోల్పోయినప్పుడు వంన్లో ఎంత వేదన అనుభవించారని.. 2019లో సునీత కూడా తండ్రిని పోగొట్టుకుని అంతే మనోవేదన అనుభవించారని చెప్పారు సౌభాగ్యమ్మ. 'మన కుటుంబంలోని వారే హత్యకు కారణం కావడం మరింత బాధపెట్టింది. నీ పత్రిక, టీవీ ఛానల్, పార్టీ వర్గాలు తీవ్రరూపంలో మాట్లాడారు. చెప్పలేనంత విధంగా వ్యక్తిత్వ హననం చేయించడం నీకు తగునా' అని ప్రశ్నించారు. 'నిన్ను సీఎంగా చూడాలని ఎంతో తపించిన చిన్నాన్నపై నీ సొంత మీడియా, పార్టీ వర్గాలు తీవ్రస్థాయిలో విమర్శలు చేశాయి' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.'న్యాయం కోసం పోరాటం చేస్తున్న నీ చెల్లెళ్లను హేళన చేస్తూ నిందలు మోపుతున్నారు. కొంతమంది దాడులకూ తెగబడేస్థాయికి దిగజారుతున్నా నీకు పట్టడం లేదా? సునీతకు మద్దతుగా నిలిచి పోరాడుతున్న షర్మిలనూ టార్గెట్ చేస్తుంటే నిమ్మకు నీరెత్తినట్లు ఉండటమేంటి?. కుటుంబసభ్యునిగా కాకపోయినా రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఇదేనా నీ కర్తవ్యం? ఇంకా బాధించే అంశం.. హత్యకు కారకులైన వారికి మళ్లీ ఎంపీగా అవకాశం కల్పించడం. ఇది సమంజసమా? ఇలాంటి దుశ్చర్యలు నీకు ఏమాత్రం మంచిది కాదు. హత్యకు కారకుడైన నిందితుడు నామినేషన్ దాఖలు చేశాడు. చివరి ప్రయత్నంగా ప్రార్థిస్తున్నా. రాగద్వేషాలకు అతీతంగా పాలన సాగిస్తానని ప్రమాణం చేసిన ముఖ్యమంత్రిగా.. న్యాయం, ధర్మం, నిజం వైపు నిలబడాలని వేడుకుంటున్నా' అంటూ లేఖ రాశారు సౌభాగ్యమ్మ.అటు పులివెందులలో ముఖ్యమంత్రి జగన్ నామినేషన్ దాఖలు చేశారు. అంతకముందు జరిగిన సభలో వైఎస్ షర్మిల, సునీత రెడ్డిలు టార్గెట్‌గా ఘాటు వ్యాఖ్యలు చేశారు. వివేకాను చంపిన నిందితుడికి మద్ధతిస్తుంది ఎవరు? వివేకాకు రెండో భార్య ఉన్నది వాస్తవం కాదా? .. అవినాష్‌రెడ్డి లేవనెత్తిన ప్రశ్నలు సహేతుకమే కదా? అవినాష్‌రెడ్డి ఏ తప్పు చేయలేదు.. అవినాష్‌రెడ్డి జీవితాన్ని నాశనం చేయడానికి కుట్ర చేస్తున్నారన్నారు. వైఎస్ అవినాష్ ఏ తప్పూ చేయలేదని నమ్ముతున్నా.. వైఎస్ఆర్ పేరు చెరిపేసే కుట్ర జరుగుతోందన్నారు.



# వీళ్లా వైఎస్సార్ వారసులు ? అవినాష్ జీవితాన్ని నాశనంచేయాలనిచూస్తున్నారు జగన్

పులివెందుల మన జనప్రగతి ఏప్రిల్ 25:– మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసులో పరిణామాలపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం ఉదయం నామినేషన్ కోసం పులివెందుల వెళ్లిన సీఎం జగన్.. అంతకు ముందు సీఎస్ఐ గ్రౌండ్‌లో జరిగిన బహిరంగ సభలో మాట్లాడారు. చిన్నాన వివేకాను చంపింది ఎవరో దేవుడికి, ఈ జిల్లా ప్రజలకు తెలుసన్నారు. వివేకాను చంపిన నిందితుడికి మద్దతు ఇస్తుంది ఎవరు?.. వివేకాకు రెండో భార్య ఉన్నది నిజం కాదా?.. ఎవరు ఫోన్ చేస్తే అవినాష్ అక్కడికి వెళ్లారో తెలియదా అని ప్రశ్నించారు. అవినాష్ ఇటీవల లేవనెత్తిన ప్రశ్నలు సహేతుకమే కదా.. వైఎస్ అవినాష్ ఏ తప్పు చేయలేదన్నారు. ఆయన ఎలాంటి తప్పు చేయలేదని బలంగా నమ్మాను కాబట్టే టికెట్ ఇచ్చానన్నారు. అవినాష్ రెడ్డి జీవితం నాశనం చేయాలని చూస్తున్నారని.. ఎస్సుఎస్సు వుమాకలతో చెల్లెమ్మలు కుట్రలో భాగం అయ్యారన్నారు. తన సొంత లాభంకోసం ఎవరు ఈ కుట్ర చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారన్నారు.'వైఎస్సార్ కుటుంబాన్ని టార్గెట్ చేసింది ఎవరు?.. నాన్నగారిపై కక్షతో, కుట్రపూర్వకంగా కేసులు పెట్టింది ఎవరు?' అంటూ జగన్ ప్రశ్నించారు. వైఎస్సార్ పేరును ఛార్జిషీట్‌లో పేర్కొంది ఎవరు?.. వైఎస్సార్ కీర్తి ప్రతిష్టలను చెరిపేయాలని, వైఎస్సార్‌సీపీకి పేరు దక్కవద్దని, విగ్రహాలు తొలగిస్తామని చెబుతున్నవాళ్లు, ఆ పార్టీలతో చేతులు కలిపినవాళ్లా? వైఎస్సార్ వారసులా?' అంటూ ఘాటుగా స్పందించారు. పసుపు చీరలు కట్టుకుని వైఎస్సార్ శత్రువులతో చేతులు కలిపిన వీళ్లా వైఎస్సార్ వారసులు?.. చంద్రబాబు, దత్తపుత్రుడు, బీజేపీలతో పాటు %ంశ్రీ% ఇద్దరు చెల్లెమ్మలతో కుట్రలో భాగం అయ్యారన్నారు.వైఎస్సార్, జగన్‌లపై లేనిపోని ముద్రలు వేసి దెబ్బ తీయడానికి చంద్రబాబు, దత్తపుత్రుడు, వదినమ్మ ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఆ కుట్రలో భాగంగా ఈ మధ్య వైఎస్సార్ వారసులమని కొందరు ముందుకు వస్తున్నారని.. ఆ మహానేతకు ఎవరు వారసులో చెప్పాల్సింది ప్రజలన్నారు. వైఎస్సార్ పేరు కనబడకుండా చేయాలని కాంగ్రెస్ ప్రయత్నించిందని.. రాష్ట్రాన్ని విడగొట్టిన కాంగ్రెస్‌కు ఎవరైనా ఓటేస్తారా? అన్నారు. హోదాను తుంగలో తొక్కిన కాంగ్రెస్‌కు ఎవరైనా ఓటేస్తారా?.. నోటాకు వచ్చినన్ని ఓటర్లు రాని కాంగ్రెస్‌కు ఎవరైనా ఓటేస్తారా? అంటూ ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే బాబుకి ఓటేసినట్లు కాదా?.. మన ఓట్లు చీలిస్తే చంద్రబాబుకు, బీజేపీకి లాభమా? కాదా? అన్నారు.కరువు ప్రాంతంగా ఉన్న పులివెందులకు కృష్ణా జలాలు వస్తున్నాయని.. తన తండ్రి, ఆ మహానేత దివంగత నేత వైఎస్సార్ వల్లే ఈ అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు జగన్. పులివెందుల కల్చర్, కడప కల్చర్, రాయలసీమ కల్చర్ అంటూ 'మనపై' వేలెత్తి చూపిస్తున్నారన్నారు. మంచి మనసు, బెదిరింపులకు లొంగకపోవడం ఇక్కడి కల్చర్.. టీడీపీ మాఫియా, నాలుగు దశాబ్దాల దుర్మార్గాన్ని ఎదురించింది పులివెందుల బిడ్డే అన్నారు. పులివెందుల తన ప్రాణమని..పులివెందుల అంటే అభివృద్ధి, నమ్మకం, ఒక సక్సెస్ స్టోరీ అన్నారు. ఈ అభివృద్ధికి కారణం వైఎస్సార్.. ఆయన బాటలో మరో రెండు అడుగులు ముందుకు వేసింది ఈ ప్రభుత్వమన్నారు.



# జగన్ పాలనను తిరిగి కోరుకుంటున్న ప్రజలు

ప్రొద్దుటూరు, మన జనప్రగతి ఏప్రిల్ 25:– జగన్ పాలనను ప్రజలు తిరిగి కోరుకుంటున్నారని, ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపిస్తామని ప్రజలు తెలుపుతున్నారని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని దొరసానిపల్లెలో ఆయన, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారికి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో స్థానిక దొరసానిపల్లె ప్రజలు పాల్గొని, అడుగు అడుగునా దొరసానిపల్లె గ్రామ ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున కడప పార్లమెంటు అభ్యర్థిగా వైఎస్ అవినాష్ రెడ్డిని, ప్రొద్దుటూరు శాసనసభ అభ్యర్థిగా రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డికి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వేయించి అఖండ మెజారిటీ తో గెలిపించాలని ప్రతి గడపకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, సర్పంచ్ అరవ ఈశ్వరమ్మ, నాయకులు అరవ మునివర, పాతకోట బల రామిరెడ్డి, స్థానిక వైఎస్ఆర్సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు




# శ్రీశైలం వెళ్తున్నారా బీ అలర్ట్

శ్రీశైలం మన జనప్రగతి ఏప్రిల్ 25:– యూజ్ చేయడానికి ప్లాస్టిక్ ఎంత కన్వినియంటో దాన్ని వదిలించుకోవడం అంత కష్టం. పర్యావరణానికి ప్లాస్టిక్ ఎంతటి పెనుముప్పుగా మారిందో మన కళ్లెదుటే కనిపిస్తోంది. ప్లాస్టిక్ వినియోగాన్ని మానుకోవాలని, తగ్గించుకోవాలని ప్రభుత్వాలు ఎంతగా చెప్తున్నా వదిలించుకోలేని పరిస్థితి. మన జీవితంలో ప్లాస్టిక్ ఒక భాగంగా మారింది. మట్టిలో ప్లాస్టిక్ కలిసి పోవాలంటే వందల ఏళ్లు పడుతుంది. అందుకే ఏ చెత్త కుప్ప దగ్గర చూసినా ప్లాస్టికే కనిపిస్తుంది. ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టేందుకు శ్రీశైలం దేవస్థానం, అటవీ శాఖ అధికారులతో కలిసి కీలక నిర్ణయం తీసుకుంది.ప్లాస్టిక్ కారణంగా పర్యావరణానికి, మూగ జీవాలకు, మానవాళికి ఎంత ప్రమాదముందో అందరికీ తెలిసిందే. ఇప్పటికే ఏపీ ప్రభుత్వం సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై నిషేధం విధించగా.. ప్లాస్టిక్ నిషేధాన్ని మరింత కఠినంగా అమలు చేసేలా అధికారులు నిర్ణయించారు. షేదాజ్ఞలు పాటించని వారిపై జరిమానా విధించాలని భావిస్తున్నారు. ఈ క్రమంలోనే నంద్యాల జిల్లా శ్రీశైలంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తి స్థాయిలో అరికట్టేందుకు సిద్ధమవుతున్నారు. ప్లాస్టిక్ నిషేధానికి స్వచ్ఛందంగా సహకరించాలని అటవీశాఖ ఫీల్డ్ డైరెక్టర్ మూర్తి దేవస్థానం ఈఓ పెద్దిరాజు స్దానికులను భక్తులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్లాస్టిక్ నిషేధంపై స్దానిక అటవీశాఖ సైన్స్ ల్యాబ్‌లో అధికారులతో స్దానిక వ్యాపారస్తులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. శ్రీశైలంలో ఇప్పటికే గత పదిరోజులుగా ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లను నిషేదించారు. వాటర్ బాటిళ్ల అమ్మకాలను పూర్తిగా నిలిపివేశారు. శ్రీశైలంలో పర్యావరణాన్ని పచ్చదనాన్ని కాపాడాలాని, అడవి జంతువుల రక్షణకు అందరు సహకరించాలని ఫీల్డ్ డైరెక్టర్ మూర్తి దేవస్థానం అధికారులను వ్యాపారస్తును కోరారు. ఇప్పటికే పలు కంపెనీల వాటర్ బాటిళ్లను క్షేత్రంలోని షాపుల్లో అమ్మకాలు నిలిపివేశారు. మే ఒకటవ తేదీ నుంచి పూర్తి స్థాయిలో శ్రీశైలం మండలం మొత్తంలో కూడా ప్లాస్టిక్ వాటర్ బాట్లను అమ్మకూడదని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటి వరకు ఉన్న వాటర్ బాటిళ్ల స్టాక్ మాత్రమే సేల్ చేసుకోవాలని సూచించారు అధికారులు. ఇక నుంచి ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లను శ్రీశైల క్షేత్ర పరిధిలోకి అనుమతించమని తేల్చి చెప్పారు.శ్రీశైలం క్షేత్ర పరిధిలో పూర్తిగా మే ఒకటి నుంచి ప్లాస్టిక్ వస్తువులను నిషేదిస్తున్నట్లు ఈఓ పెద్దిరాజు స్పష్టం చేశారు. భక్తులందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఒక్కొక్కటిగా శ్రీశైలంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి నిషేదిస్తామని వెల్లడించారు. ఇక నుంచి వాటర్ బాటిళ్లను గాజు సీసాలలో మాత్రమే వినియోగంచేందుకు చర్యలు తీసుకున్నామని ఈవో పెద్దిరాజు తెలిపారు. శ్రీశైలం నల్లమల అడవులలో ఉండటంతో అడవి జంతువులకు వన్యప్రాణులకు ప్లాస్టిక్ వస్తువుల వల్ల హాని కలుగుతుందని, పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన గుర్తు చేశారు.



# ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి కాల్పులు.. ఒక జవాన్ మృతి..

విజయవాడ మన జనప్రగతి ఏప్రిల్ 25:– ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని దంతెవాడ జిల్లాలో మరో సారి కాల్పుల మోత కొనసాగుతుంది. డిస్ట్రిక్ట్ రిజర్వ్‌డ్ గార్డ్ జవాన్లకు అలాగే, మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు జరుగాయి. ఈ ఎదురుకాల్పుల్లో ఒక జవాను తన ప్రాణాలను కోల్పోయారు. కాగా, దంతెవాడ జిల్లా బార్సూర్ పరిధిలోని హందవాడ, హితవాడలో మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో డీఆర్జీ ( డిస్ట్రిక్ట్ రిజర్వ్‌డ్ గార్డ్ ) పోలీసులు కూంబింగ్ నిర్వహిస్తుండగా.. పోలీసుల కదలికలను కనిపెట్టిన మావోయిస్టులు.. ఒక్క సారిగా కాల్పులు చేయడం ప్రారంభించారు మరో వైపు నుంచి కూడా పోలీసులు కాల్పులు చేయడంతో ఈ కాల్పుల్లోనే దంతెవాడ డీఆర్జీ కానిస్టేబుల్ జోగరాజ్ కర్మ మృతివాత పడ్డాడు. మరో కానిస్టేబుల్ పరశురామ్‌కు సైతం తీవ్ర గాయాలయ్యాయి. ఇక, కానిస్టేబుల్ పరశురామ్‌ను చికిత్స నిమిత్తం రాయ్‌పూర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఇక, కాల్పుల్లో ఇద్దరు మవోయిస్టులకు సైతం గాయాలు అయినట్లు సమాచారం. కాగా, ఎదురు కాల్పులు చోటు చేసుకున్న ప్రాంతంలో భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహిస్తున్నాయి.



# మా కెప్టెన్ మోదీ.. కాంగ్రెస్ కెప్టెన్ ఎవరు సూటిగాప్రశ్నించిన భారతీయ జనతా పార్టీ

కరీంనగర్ మన జనప్రగతి ఏప్రిల్ 25:- కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా బండి సంజయ్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమంలో గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు బండి సంజయ్. బండి సంజయ్ నామినేషన్ తర్వాత కరీంనగర్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్,




బీఆర్ఎస్‌లపై విరుచుకుపడ్డారు బీజేపీ నేతలు. ఈ రెండు పార్టీలకు ఓటు అడిగే నైతిక హక్కులేదని విమర్శించారు.లోక్ సభ ఎన్నికల్లో ఇప్పటికే గుజరాత్‌లో బీజేపీ ఖాతా తెరిచిందని గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్రబాయి పటేల్ తెలిపారు. సూరత్ లోక్‌సభ స్థానాన్ని బీజేపీ ఏకగ్రీవంగా గెలుచుకుందన్నారు. నరేంద్ర మోదీ నేతృత్వంలో 400 సీట్లలో విజయం సాధిస్తామన్న ఆయన, ఇంకా 399 సీట్లలో మనం గెలిపించాలని పిలుపునిచ్చారు. మోదీజీ మూడోసారి ప్రధానమంత్రి కానున్నారని స్పష్టం చేశారు. మోదీని ఆశీర్వదించండి.. తెలంగాణ సంక్షేమాన్ని మోదీ చూసుకుంటారన్నారు భూపేంద్రబాయి. నరేంద్ర మోదీ పాలనలో ప్రపంచవ్యాప్తంగా భారతదేశ గౌరవాన్ని పెంచారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపి, భారత విద్యార్థులను సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చిన ఘనత నరేంద్ర మోదీకే దక్కిందన్నారు గుజరాత్ సీఎం. మా కెప్టెన్ మోదీ..కాంగ్రెస్ కెప్టెన్ ఎవరని ప్రశ్నించారు బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్. తానూ లోకల్, బీఆర్ఎస్ అభ్యర్థి నాన్‌లోకల్, కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా గుర్తుపట్టలేని పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. తనను ఓడగొట్టడానికి ఆ రెండు పార్టీలు ఏకమయ్యాయని మండిపడ్డారు. 12వేల కోట్ల రూపాయలతో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన తనకే ప్రజల మద్దతు ఉందన్నారు బండి సంజయ్. దేశం మొత్తం ప్రధాని నరేంద్ర మోదీ వైపు చూస్తోందన్నారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి. మరోసారి బీజేపీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్ కోసం అన్ని వర్గాల ప్రజలు మే 13న ఓటు వేయాలని అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు కిషన్ రెడ్డి.

# సీఎం జగన్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంది

విజయవాడ మన జనప్రగతి ఏప్రిల్ 25:- ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడంతో అన్ని పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని ఉధృతం చేస్తున్నారు ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 39 డివిజన్ గడప గడపకు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎంపీ కేశినేని నాని కూతురు కేశినేని శ్వేతా ఈ సందర్భంగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం



సుభిక్షంగా ఉందన్నారు.. విద్యకు పెద్దపీట వేసి నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్య అందజేస్తున్నారని ప్రశంసలు కురిపించారు.. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలోనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఎంపీ కేశినేని నాని రెండు దఫాలుగా లోక్ సభకు ప్రాతినిధ్య వహించి.. నియోజకవర్గంలో అనేక సమస్యలు పరిష్కరించారని గుర్తుచేశారు. ఎంపీగా కేశినేని నాని దుర్గగుడి ఫ్లైఓవర్, నందిగామ బైపాస్ నిర్మాణం వంటి దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించారని తెలిపారు కేశినేని శ్వేతా.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో చేసిన అభివృద్ధికి కళ్లకు కట్టినట్టు కనబడుతుందన్నారు. ఇక, స్థానికంగా ఓటు లేని వ్యక్తులు, ప్రతిపక్ష పార్టీ నాయకులు విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ప్రజల ముందుకు వచ్చి ఓట్లు అభ్యర్థిస్తున్నారు.. చైతన్యవంతులైన పశ్చిమ నియోజకవర్గం ప్రజలు స్థానికేతరులైన నాయకులను నమ్మరని తెలిపారు. నిరంతరం ప్రజల్లో ఉండే ఎంపీ అభ్యర్థి కేశినేని నాని, ఎమ్మెల్యే అభ్యర్థి ఆసిఫ్ లకు ఓట్లు వేయాలని.. భారీ మెజార్టీతో పార్లమెంట్, అసెంబ్లీకి పంపించాలని ప్రజలను కోరుతూ ప్రచారం నిర్వహించారు కేశినేని శ్వేతా.

# వైసీపీ ఎమ్మెల్యే నామినేషన్ ర్యాలీలో అపశృతి

## మంటల్లో కాలిపోయిన టీడీపీ కార్యకర్త ఇల్లు

అవనిగడ్డ మన జనప్రగతి ఏప్రిల్ 25:- కృష్ణా జిల్లా అవనిగడ్డలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు నామినేషన్‌లో అపశృతి జరిగింది. అవనిగడ్డ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసేందుకు సింహాద్రి రమేష్‌బాబు ర్యాలీ నిర్వహించారు. ఆ సమయంలో కాల్చిన టపాసుల వల్ల నాలుగో వార్డుకు చెందిన టీడీపీ కార్యకర్త యాసం వెంకటేశ్వరరావు, ఆయన పెదనాన్న శ్రీనివాసరావులకు చెందిన రెండు పోర్షన్ల ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. యాసం శ్రీనివాసరావు, ఆయన భార్య ఇటీవల చనిపోగా వారి పోర్షన్లో ఎవరూ



ఉండడం లేదు. మరో పోర్షన్లో వెంకటేశ్వరరావు కుటుంబం నివాసం ఉంటోంది. మంటలు రేగిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది.ఈ ఘటనలో రూ.6 లక్షల మేర ఆస్తినష్టం జరిగినట్లు చెబుతున్నారు. ఇంట్లో ఫ్రిజ్, చెక్క బీరువా, అందులోని 50 గ్రాములకు పైగా బంగారు ఆభరణాలు, టీవీ, ఇతర ఫర్నిచర్, ఇంటి పత్రాలు కాలిపోయాయి. ఇంటి నిర్మాణం కోసం ఉంచిన టేకు కలప, రూ.2 లక్షలతో కొనుగోలు చేసి తెచ్చిన గ్రానైట్ రాళ్లు, టైల్స్ కాలిపోయినట్లు బాధితుడు చెబుతున్నారు. ఎమ్మెల్యే అనుచరులు ఏడాదిన్నర నుంచి తనపై వేధింపులకు పాల్పడుతున్నారని టీడీపీ కార్యకర్త వెంకటేశ్వరరావు ఆరోపించారు. గతంలో వైఎస్సార్‌సీపీ నేతల ప్రోద్బలంతో స్థానిక అధికారులు గతంలో తమ ఇంటి స్థలం ప్రభుత్వానిదంటూ మరుగుదొడ్లను పగలగొట్టి, గుడిసెను తొలగించారని చెబుతున్నారు.ఆ వెంటనే తాను హైకోర్టులో స్టే తెచ్చుకున్నానని.. కొద్ది రోజుల తర్వాత స్టే ఎత్తివేశారన్నారు. మరోసారి తమ స్థలంలో రోడ్డు వేసే ప్రయత్నం చేశారన్నారు. దీంతో హైకోర్టులో కోర్టు ధిక్కరణ కేసు వేశామని.. అప్పటి నుంచి అధికార పార్టీ నాయకులు మరింత కక్ష పెంచుకున్నట్లు చెప్పుకొచ్చారు. ఇప్పుడు తమ ఇంటిపై కావాలని టపాసులు వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశానని.. వెంకటేశ్వరరావు కుటుంబాన్ని ఎమ్మెల్యే రమేష్‌బాబు అనుచరులు దారుణంగా హింసించారని జనసేన పార్టీ అవనిగడ్డ అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ ఆరోపించారు. బాధిత కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈ ఘటనపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తానని చెప్పారు.. బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు.అవనిగడ్డలో అగ్నిమాపక కేంద్రం నుంచి ఈ ఇల్లు కిలోమీటరు దూరంలో ఉంది. అయితే ఈ ఇంటికి నిప్పు అంటుకోగానే మోపిదేవి మండలం, బొబ్బర్లంకలో కరకట్ట ప్రక్కన చెత్త తగలబడుతుంది అని ఫోన్ రావడం ఫైర్ వాహనం వెళ్లటం.. మరో ఐదు నిమిషాల్లో ఫైర్ వాహనం తిరిగిరావడం ఇదంతా చూసిన వారికి ఏమి జరుగుతుందో అర్థం కానీ పరిస్థితి కనిపించింది. ఈ ఘటన స్థానికంగా కలకలంరేపింది.. ఈ ఘటనపై పోలీసులు స్పందించాల్సి ఉంది.

# సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు


హైదారాబాద్ మన జనప్రగతి ఏప్రిల్ 25:- రిజర్వేషన్లు కావాలంటే కాంగ్రెస్ కి వద్దు అనుకుంటే బీజేపీ కి ఓటు వేయాలని సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. జనాభా ప్రకారం రిజర్వేషన్ ఇస్తాం అని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని స్పష్టం చేశారు. దీన్ని అడ్డుకోవాలని కుట్ర జరుగుతోందన్నారు. రాహుల్ గాంధీ ఓబీసీ పక్షాన నిలబడ్డారు అని అన్నారు. రిజర్వేషన్లు రద్దు చేయాలని అనుకుంటున్నారని.. బీజేపీ కి వేసే ప్రతీ ఓటు.. రిజర్వేషన్ల రద్దుకు తోడ్పాటని



అన్నారు. వర్గీకరణ కోరుకునే వాళ్ళు%ూ% బీజేపీ కి ఎలా మద్దతు ఇస్తారో అర్థం కావడం లేదన్నారు. రిజర్వేషన్లు కావాలంటే కాంగ్రెస్ కి%ూ% వద్దు అనుకుంటే బీజేపీ కి వేయాలని సూచించారు. ఇదే రెఫరెండం అంటూ రేవంత్ అన్నారు. పదేళ్ళలో ఎన్డీఏ వైఫల్యం ప్రజలకు వివరించే బాధ్యత మాదన్నారు. మోడీ ఇచ్చిన 2 కోట్ల ఉద్యోగాల హామీ ఏమైందన్నారు. పదేళ్ళలో 20 కోట్ల ఉద్యోగాలు ఇస్తా అన్నారు.. కానీ 7 లక్షల ఉద్యోగాలు ఇచ్చారన్నారు. రైతుల ఆదాయం రెండింతలు చేస్తా అన్నారు.. ఏం చేశారు ? అని ప్రశ్నించారు. నల్లచట్టాలు తెచ్చి రైతులను బానిసలు చేసే కుట్ర చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల ఆందోళనతో .. మోడీ క్షమాపణ చెప్పారన్నారు. స్విస్ బ్యాంక్ లో ఉన్న నల్లధనం తీసుకువచ్చి పేదల అకౌంట్ లో వేస్తా అన్నారు. ఒక్కటి ఖాతాలోకి ఇవ్వలేదు మోడీ అని తెలిపారు. సిలిండర్ 1200 కి పెంచాడు, పప్పు ధర పెరిగిందన్నారు.భక్తులం అని చెప్పే బీజేపీ..అగరు వత్తుల పై కూడా జీఎస్టీ వేసిందని మండిపడ్డారు. పిల్లలు వాడే పెన్సిల్ మీద కిడా జీఎస్టీ వేశాడు మోడీ అని మండిపడ్డారు. 14 మంది ప్రధానులు చేసిన అప్పు 54 లక్షల కోట్లు చేశారన్నారు. మోడీ ఒక్కడే 113 లక్షల కోట్ల అప్పు చేశాడన్నారు. డబుల్ ఇంజన్ అంటే.. ఆధాని.. ప్రధాని అన్నారు. ఎస్సీ, ఎస్టీ లు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆర్ఎస్ఎస్ అజెండా అమలు చేస్తున్న మోడీ.. రిజర్వేషన్లు కూడా తీసేస్తారన్నారు. రాజ్యాంగం పై బీజేపీ ఆఖరి యుద్ధం ప్రకటించిందని తెలిపారు. 400 సీట్లు ఉంటేనే అది రద్దు అవుతుందన్నారు. అందుకే బీజేపీ 400 సీట్ల స్లోగన్ తీసుకుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

# ఉప్పల్ స్టేడియం వద్ద ఉద్రిక్తత

హైదారాబాద్ మన జనప్రగతి ఏప్రిల్ 25:- ఉప్పల్ స్టేడియం వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఉప్పల్ స్టేడియంను ముట్టడించేందుకు వెళుతున్న యూత్ కాంగ్రెస్ నేత శివసేన రెడ్డిని రామంతపూర్ వద్దే పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఉప్పల్ స్టేడియం వద్ద యూత్ కాంగ్రెస్ నేతలు భారీ ఎత్తున తరలిరావడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. దీంతో పోలీసులు అలర్ట్ అయ్యారు. శివసేశారెడ్డి ని అడ్డుకుని ఉప్పల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. హైదరాబాద్ బెంగళూరు మధ్య జరిగే మ్యాచ్ టికెట్లను పెద్ద ఎత్తున బ్లాక్లో అమ్మారంటూ యూత్ కాంగ్రెస్ నేతలు ఆందోళన చేపట్టారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా



ఉన్న జగన్మోహన్ రావు తనకు చెందిన అక్షర స్కూల్స్ యాజమాన్యంతో అక్రమంగా టిక్కెట్లను బ్లాక్లో అమ్ముతున్నారంటూ ఆందోళనకు శివసేనారెడ్డి పిలుపునిచ్చారు. దీంతో ఉప్పలే స్టేడియం వద్దకు పెద్ద ఎత్తున యూత్ కాంగ్రెస్ నేతలు తరలి రావడంతో ఉద్రికత్త చోటుచేసుకుంది. యూత్ కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ కాంప్లిమెంటరీ పాసులను కూడా బ్లాక్లో అమ్ముతున్నారని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా హెచ్ సిఏ వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. టికెట్ల వ్యవహారంలో అనేక ఆరోపణలు వస్తున్నాయని తెలిపారు. అందుకే ప్రెసిడెంట్ పై ఉప్పల్ స్టేషన్లో కేసు పెట్టబోతున్నామని క్లారిటీ ఇచ్చారు. హెచ్ సీ ఏ ప్రెసిడెంట్ ఇంకా టిఆర్ఎస్ నేతల కనుసన్నల్లో నడుస్తున్నాడని ఆరోపించారు. హరీష్ రావు బినామీగా ఉండి బ్లాక్ టికెట్స్ అమ్ముకుంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. వివిధ శాఖలకు ఇవ్వాల్సిన కాంప్లిమెంటరీ టికెట్లను సైతం జగన్ మోహన్ రావు అక్రమంగా అమ్ముకుంటున్నాడని మండిపడ్డారు. జగన్ మోహన్ రావు తక్షణమే ప్రెసిడెంట్ గా తప్పుకోవాలన్నారు. చేతకాని వాడిలా జగన్ మోహన్ రావు ఫోన్ స్విచాఫ్ చేసి పెట్టుకున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్లబ్ మెంబర్స్ కి ఇచ్చే టికెట్లను కూడా అమ్ముకుంటున్నాడని మండిపడ్డారు.

# చంద్రబాబుతో బీజేపీ జాతీయ నేతల భేటీ

విజయవాడ మన జనప్రగతి ఏప్రిల్ 25:- బీజేపీ-టీడీపీ-జనసేన పొత్తులో ఎన్నికలకు వెళ్తుండగా.. ఇప్పటికే పలుమార్లు బీజేపీ కేంద్ర పెద్దలు చంద్రబాబుతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు ఇక గురువారం టీడీపీ అధినేత చంద్రబాబుతో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మరికొందరు బీజేపీ పెద్దలు సమావేశం అయ్యారు ఆంధ్రప్రదేశ్‌లో తాజా రాజకీయ పరిస్థితులపై ప్రముఖంగా చర్చించారు సీఎం వైఎస్ జగన్‌పై రాయి దాడి ఘటన సహా ఇతర అంశాలపై కూడా సుదీర్ఘ చర్చ సాగింది.. కొందరు అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై ప్రస్తావన వచ్చిందట.. ఇక, పెన్షన్ల పంపిణీలో వైసీపీ రాజకీయం చేస్తోందని పీయూష్ గోయల్ కి వివరించారు చంద్రబాబు నాయుడు.. మరోవైపు వచ్చే (మే నెల) నెలలో ఆంధ్రప్రదేశ్‌లో జరిగే ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనలపై కూడా చర్చించారట.. చంద్రబాబుతో భేటీ అయిన వాళ్లల్లో బీజేపీ జాతీయ కార్యదర్శి అరుణ్ సింగ్, జాతీయ సంయుక్త కార్యదర్శి శివ్ ప్రకాష్ తదితర నేతలు ఉన్నారు. కాగా, ఇప్పటికే బీజేపీ-టీడీపీ-జనసేన నేతలు ఉమ్మడిగా

# పులివెందులలో సీఎం జగన్ నామినేషన్

పులివెందుల మన జనప్రగతి ఏప్రిల్ 25:- ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో గురువారం కీలక ఘట్టం ముగియనుంది గురువారం మధ్యాహ్నం 3 గంటలతో నామినేషన్ల గడువు ముగియనుండడంతో ఉదయమే తాను ప్రాతినిథ్యం వహిస్తోన్న కడప జిల్లా పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గంలో నామినేషన్ దాఖలు చేశారు సీఎం వైఎస్ జగన్ గురువారం తాడేపల్లిలోని ఇంటి నుంచి తన భార్య వైఎస్ భారతి తో కలిసి బయల్దేరిన సీఎం జగన్ గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక విమానంలో కడప ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు ఇక, కడప నుంచి హెలికాప్టర్‌లో పులివెందులలో దిగారు మొదట సీఎస్ఐ గ్రౌండ్‌లో నిర్వహించే బహిరంగసభలో పాల్గొని వివిధ అంశాలపై మాట్లాడారు ముఖ్యంగా తమ ప్రాంత నేతలపై, వైఎస్ వివేకా కేసులో కీలక వ్యాఖ్యలు చేశారు అనంతరం పులివెందుల అసెంబ్లీ వైసీపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు వైఎస్సార్‌సీపీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి . బహిరంగ సభ ముగియగానే సీఎస్ఐ గ్రౌండ్ నుంచి నేరుగా మినీ సెక్రటేరియట్‌లోని ఆర్వో ఆఫీస్‌కు వెళ్లారు. అక్కడ పులివెందుల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. మరోవైపు ఈ ఎన్నికల్లో పులివెందులలో ఎన్నికల ప్రచార బాధ్యతలను తన సతీమణి వైఎస్ భారతికి అప్పజెప్పారు సీఎం జగన్ నేటి నుంచి వారం రోజుల పాటు పులివెందులతో పాటు కడప లోక్‌సభ పరిధిలోని నియోజకవర్గాల్లోనూ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు వైఎస్ భారతి ఈ నామినేషన్ కార్యక్రమంలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పులివెందుల మున్సిపల్ ఇంచార్జి వైఎస్ మనోహర్ రెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరి చిన్నప్ప మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పాల్గొన్నారు



# ఎందరు కలిసివచ్చినా జగన్‌ను టచ్ చేయలేరు

## ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

పులివెందుల మన జనప్రగతి ఏప్రిల్ 25:- 2019లో ఏ విధంగా ఆదరించారో 2024లో కూడా అదే విధంగా ఆదరించాలి సంక్షేమ రాజ్యాన్ని ముందుకు సాగించేలా ప్రజలు దీవించాలి అన్నారు కడప లోక్‌సభ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి పులివెందులలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల జగనన్న పాలనలో పులివెందుల ఎంతో అభివృద్ధి చెందింది నాలుగు సార్లు సీబీఆర్ కు ఫుల్ కెపాసిటీ నీటిని నింపారని తెలిపారు. చంద్రబాబు పులివెందులకు వచ్చి పోయిన తర్వాత వర్షం లేకుండా పోయిందన్న ఆయన ఈ 16 నెలల కరువు కాలంలో లింగాల, పీబీసీ కాలుల ద్వారా అరటి రైతులకు నీళ్ల ఇచ్చాం అని గుర్తుచేశారు. 2014 నుంచి 2019 వరకు జిల్లా యంత్రాంగానికి 750 కోట్ల రూపాయలు వ్యవసాయ భీమా వస్తే, జగనన్న ప్రభుత్వంలో 2019 నుంచి 24 మధ్యలో 1900 కోట్లు పంటలు బీమా మంజూరు అయ్యిందన్నారు.

వైసీపీ అభివృద్ధి చేస్తూ ఉంటే, ప్రతిపక్షాలు చేసేది లేక గుంపులు కట్టుకొని వస్తున్నారని ఎద్దేవా చేశారు అవినాష్ రెడ్డి. చంద్రబాబుతో పాటు, ప్యాకెట్ స్టార్, బీజేపీ, పరోక్షంగా కాంగ్రెస్ ఎందరు కలిసి వచ్చిన జగన్‌ను టచ్ చేయలేరని స్పష్టం చేశారు. 2019లో వైసీపీని ఏ విధంగా ఆదరించారో 2024లో కూడా అదే విధంగా ఆదరించాలి సంక్షేమ రాజ్యాన్ని ముందుకు సాగించేలా ప్రజలు దీవించాలని కోరారు.



ఇక, సీఎం వైఎస్ జగన్‌కు ప్రజలే స్టార్ క్యాంపెయినర్లు. ఎంత మంది కలిసివచ్చినా.. ఎన్ని హామీలు ఇచ్చినా ఏమీ చేయలేరన్నారు. ఒక అబద్ధాన్ని వంద సార్లు చెబితే అది నిజమవుతుందనేది చంద్రబాబు సిద్ధాంతం.. వాళ్ల ట్రాప్‌లో పడవద్దు అని విజ్ఞప్తి చేశారు కడప ఎంపీ, వైసీపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి.

# వైఎస్ భారతికి పులివెందుల బాధ్యతలు

పులివెందుల మన జనప్రగతి ఏప్రిల్ 25:- సార్వత్రిక ఎన్నికలు ఆంధ్రప్రదేశ్‌లో హీట్ పెంచుతున్నాయి.. ఇప్పటికే ప్రచార పర్వంలో నేతలు దూసుకుపోతుండగా నామినేషన్ల ప్రక్రియ పూర్తి కానుండడంతో మరింత విస్తృతంగా ప్రచారం చేసేందుకు వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు ఇక, సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల అసెంబ్లీ స్థానం బాధ్యతలను ఆయన సతీమణి వైఎస్ భారతికి అప్పగించారు గురువారం నుండి వారం రోజులపాటు పులివెందులలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు వైఎస్ భారతి రాష్ట్ర రాజకీయాలలో ముఖ్యమంత్రి బిజీగా ఉన్న నేపథ్యంలో పులివెందుల బాధ్యతలు భారతి చేపట్టనున్నారు.. 2014, 2019 ఎన్నికలలో కూడా పులివెందులలో ఎన్నికల ప్రచార బాధ్యతలు చేపట్టారు భారతి ఇక, పులివెందుల తోపాటు కడప పార్లమెంట్ పరిధిలోనూ పలు నియోజకవర్గాలలో వైఎస్ భారతి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారట ఈ నేపథ్యంలో గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితో కలిసి పులివెందులకు చేరుకున్నారు



# చంద్రబాబు సీఎం అవుతారు

విజయవాడ మన జనప్రగతి ఏప్రిల్ 25:- చంద్రబాబు మళ్లీ ఆంధ్రప్రదేశ్ సీఎం అవుతారు ఏపీ నుంచి 25 ఎంపీలు మా కూటమికి వస్తారు అనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు కేంద్రమంత్రి పీయూష్ గోయల్ ఏపీకి వచ్చిన ఆయన గురువారం టీడీపీ అధినేత చంద్రబాబుతో సమావేశం అయ్యారు ఆంధ్రప్రదేశ్‌లో తాజా రాజకీయ పరిస్థితులపై ప్రముఖంగా చర్చించారు సీఎం వైఎస్ జగన్‌పై రాయి దాడి ఘటన సహా ఇతర అంశాలపై కూడా సుదీర్ఘ చర్చ సాగింది.. కొందరు అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై ప్రస్తావన వచ్చిందట ఇక, పెన్షన్ల పంపిణీలో వైసీపీ రాజకీయం చేస్తోందని పీయూష్ గోయల్ కి వివరించారు చంద్రబాబు నాయుడు మరోవైపు వచ్చే (మే నెల) నెలలో ఆంధ్రప్రదేశ్‌లో జరిగే ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనలపై కూడా చర్చించారట అనంతరం మీడియాతో మాట్లాడిన పీయూష్ గోయల్ తెలుగు నేలకు నేను రావడం గర్వంగా భావిస్తున్నాను గత ఐదేళ్ళుగా ఏపీ చాలా వెనుకబడింది రైతులను ఏపీలో పూర్తిగా పట్టించుకోవడం మానేశారని ఆరోపించారు ఇసుక మాఫియా, ల్యాండ్ మాఫియా, లిక్కర్ మాఫియాలకు కేంద్రంగా ఏపీ మారిందని విమర్శించారు పీయూష్ గోయల్ కేంద్రం ఇచ్చిన గృహాలు అన్నీ ప్రజలకు అందలేదు పోలవరం ప్రాజెక్టు 15వేల కోట్లు ఇచ్చింది కేంద్రం అని గుర్తుచేశారు. విశాఖ రైల్వే జోన్ ఇచ్చినా కూడా భూమిని రాష్ట్రం మాకు ఇవ్వలేదన్నారు. మరోవైపు భారతదేశం జీడీపీలో 5వ స్థానానికి చేరుకున్నాం 2014, 2019 లలో చేసిన ఏ హామీలను ప్రధాని నరేంద్ర మోడీ మర్చిపోలేదు రామమందిర నిర్మాణం భారతీయులందరికీ గర్వకారణంగా చెప్పుకొచ్చారు. ఇక, 2047 నాటికి వంద సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవాన్ని మనం పండుగలా చేసుకోవాలని కోరారు. ప్రతీ ఇంటికీ నీటి సదుపాయం ఉండేలా కేంద్రం పని చేసింది.. ప్రతీ భారతీయుడి భవితవ్యం కోసం కేంద్రం పని చేస్తోంది.. భారతదేశ పారిశ్రామిక అభివృద్ధికి కేంద్రం అత్యున్నత విధానాలు తీసుకొచ్చిందన్నారు. చంద్రబాబు సీఎం అవుతారు ఏపీ నుంచీ 25 ఎంపీలు మా కూటమికి వస్తారన్న ఆయన స్పెషల్ కేటగరీ స్టేటస్ కంటే ఎక్కువ లబ్ధి ఏపీకి జరిగిందన్నారు బీజేపీ ముస్లిం రిజర్వేషన్ ల విషయంలో ఎప్పుడూ వ్యతిరేకిస్తుంది ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, బీసీ రిజర్వేషన్లు మాత్రమే రిజర్వేషన్లు మాత్రమే. రాజ్యాంగంలో మార్పులు చేయాలంటే మాకు ఇప్పుడే అవకాశం ఉంది.. కాంగ్రెస్ రాజ్యాంగాన్ని మార్చాలనుకుంటోంది గాంధీ కుటుంబం కోసం అంటూ ఆరోపించారు కేంద్రమంత్రి పీయూష్ గోయల్.



# ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలపై వెంటనే తెలపండి

కడప మన జనప్రగతి ఏప్రిల్ 25 :- సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఓటర్లను మభ్యపెట్టే చర్యలతో పాటు ఎన్నికల కమీషన్ నిబంధనలను ఉల్లంఘించే అంశాలపై వెంటనే తమదృష్టికి తీసుకురావాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు కునాల్ సిల్కు, భానుదాస్ పాలవె గురువారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.
కాగా సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణ నిమిత్తం వారు బుధవారం జిల్లాకు చేరుకోవడం జరిగింది. 2011- ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన కునాల్ సిల్కు (సెల్ : 9818140243) 21- కడప పార్లమెంటరీ, 126-కడప, 129- పులివెందుల,130- కమలాపురం నియోజకవర్గాలకు జెనరల్ పరిశీలకులుగా జిల్లాకు రావడం జరిగింది. అలాగే.. 2013 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన భానుదాస్ పాలవె (సెల్ : 7350266713) 124-బద్వేల్, 131- జమ్మలమడుగు, 132- ప్రొద్దుటూరు 133- మైదుకూరు నియోజకవర్గాలకు జెనరల్ పరిశీలకులుగా జిల్లాకు రావడం జరిగింది.
ఈ సందర్భంగా వారు జిల్లా ఓటర్లకు కొన్ని సూచనలను తెలియజేశారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఎన్నికలను సజావుగా, ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే చర్యలపై సమాచారం అందినా, నగదు, బంగారం, మద్యం తదితర ఓటర్లను మభ్యపెట్టే వస్తువుల పంపిణీ జరిగినా, అక్రమంగా రవాణా జరిగినా, మరేయితర ఎన్నికల నిబంధనల ఉల్లంఘన జరిగినా... వెంటనే తమ సెల్ నెంబర్లకు కాల్ చేసి గానీ, వాట్సాప్ ద్వారా గానీ ఫిర్యాదు చేయవచ్చని వారు ఆ ప్రకటనలో తెలిపారు.

# 23వ డివిజన్లో బలిజ సంఘం నాయకుల ప్రచారం

కడప మన జనప్రగతి ఏప్రిల్ 25:- కడప అయ్యప్ప 25 కడప నగరంలోనే 23వ డివిజన్లో నాగరాజు పేట రాజరాజేశ్వరి గుడి రామాలయం వీధి నాగమణిమ గుడి గూడచారి వీధి మాజీ మున్సిపల్ చైర్మన్ హరేంద్రనాథ్ మరియు 23 డివిజన్ కార్పొరేటర్ తుంగ విజయలక్ష్మి డివిజన్ ఇంచార్జ్ ఐస్ క్రీమ్ రవి నాయకత్వంలో బలిజ సంఘం నాయకులతో కలిసి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సీఎం జగన్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ వైసిపి ప్రభుత్వం లోనే అన్ని కులాలకు మేలు జరిగిందని మరొక్కసారి జగన్మోహన్ రెడ్డికి సీఎం గా చేసుకుంటే అన్ని కులాల వారికి మతాలవారికి వైసీపీ ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్య ప్రాధాన్యత ఇచ్చారని ఇకపై కూడా అంతకంత ఇస్తారని మరెన్నో అభివృద్ధి పథకాలను ప్రవేశపెడతారని పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందని వైసిపి ప్రభుత్వానికి మరోసారి దీవించాలని అలాగే ఎమ్మెల్యే అభ్యర్థిగా అమ్జాద్ బాష గారిని ఎంపీ అభ్యర్థిగా వైఎస్ అవినాష్ రెడ్డి అఖండ మెజారిటీతో మరోసారి గెలిపించి జగనన్న పై మీ ఆశీస్సులు దీవెనలు ఓటు రూపంలో ఇయ్యాలని ప్రతి ఒక్క ఓటర్ ని కోరుకుంటున్నాను...
ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు తుమ్మలగుంట శివశంకర్, తోట కృష్ణ, ఉమామహేశ్వరి, కొండయ్య, శ్రీరాములు, రామకృష్ణ, ఉమేష్ సుదర్శన్ ,వెంకటేశ్వర్లు ,పవన్ కుమార్ రెడ్డి .. బండారు శివకేశవ ,శ్రీనివాసులు,కార్పొరేటర్ లు పత్తి రాజేశ్వరి ,కిరణ్ రెడ్డి ప్రసాద్ , డివిజన్లోలోని బలిజ సంఘం నాయకులు ,వైసిపి నాయకులు మరియు కార్యకర్తలు మహిళా కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు



మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి...
తెలుగు దినపత్రిక
26 -04-2024

# జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ ను పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు

కడప మన జనప్రగతి ఏప్రిల్ 25 :- సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి.. జిల్లాకు నియమించిన సాధారణ, వ్యయ, పోలీసు పరిశీలకులు గురువారం కలెక్టరేట్ లోని జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ ను పరిశీలించారు.




సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి పర్యవేక్షణ నిమిత్తం బుధవారం సాయంత్రం జిల్లాకు చేరుకున్న సాధారణ పరిశీలకులు కునాల్ సిల్కు, భానుదాస్ పాలవెలు.. జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్ రామరాజు, జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ లతో కలిసి గురువారం కలెక్టరేట్ లోని జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ ను పరిశీలించారు. కంట్రోల్ రూమ్ లోని అన్ని విభాగాల సిబ్బంది నిర్వహిస్తున్న విధులను వారు పరిశీలించారు. వారితో పాటు వ్యయ పరిశీలకులు రమేష్ భారతి కే.ఎస్, సత్యేంద్ర సింగ్ మెహరా, రాజేష్ కుమార్ మీనా లతో పాటు.. పోలీస్ పరిశీలకులు అర్జిత్ సేన్ ఠాకూర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల కంట్రోల్ రూమ్ ఇంచార్జి, కడప నగర కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్ ఎంసీసీ, ఎంసీఎంసి, ఎలెక్ట్రానిక్ మీడియా మానిటరింగ్ సెల్, ఎక్స్పెండెచర్ మానిటరింగ్ సెల్, సీజర్స్, సువిధ, గ్రీవిన్స్%ు% రిడ్రెసల్ సెల్ మొదలైన విభాగాల సిబ్బంది నిర్వర్తిస్తున్న విధులను గురించి పవర్ పాయింట్ ప్రెసెంటిషన్ ద్వారా పరిశీలకులకు వివరించారు. కంట్రోల్ రూమ్ తోపాటు జిల్లా సీజర్స్ స్క్రీనింగ్ కమిటీ ద్వారా కూడా పట్టుబడిన నగదు, అర్నమెంట్స్ కు సంబందించిన ఆధారాలు సమర్పించి విచారణ, నిజ నిర్ధారణ అనంతరం అప్పగించడం జరుగుతోందన్నారు. కంట్రోల్ రూమ్ సేవలపై ఎన్నికల పరిశీలకులు సంతృప్తి వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత ఎన్నికల నోడల్ అధికారులు, కంట్రోల్ రూమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పులివెందులలో కనిపించని ప్రజాస్వామ్యం

పులివెందుల మన జనప్రగతి ఏప్రిల్ 25:-
పులివెందులలో ప్రజాస్వామ్యం కనిపించలేదని , రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి పతనం మొదలైందని, పోలీసులు అలగలుగున అడ్డంకులు సృష్టిస్తున్నారని జై భీమ్ పార్టీ అభ్యర్థి దస్తగిరి అన్నారు. గురువారం నామినేషన్ వేసిన అనంతరం పార్టీ అధ్యక్షుడు జడ శ్రావణ్ కుమార్ తో కలిసి దస్తగిరి విలేకరులతో మాట్లాడుతూ నేను నామినేషన్ వేసేందుకు సిద్ధం కాగా పోలీసులు అడుగడుగునా ఆటంకాలు సృష్టించారన గురువారం ఉదయం నామినేషన్ వేయడానికి అనుమతులు తీసుకున్నానని, ఉదయం నామినేషన్ వేయకుండా పోలీసులు అడ్డుకున్నారని, సాయంత్రం మూడు గంటల లోపు నామినేషన్లు వేయాలని ఎన్నికల సంఘం నోటిఫికేషన్ లో పేర్కొన్నారని అయితే నన్ను రెండున్నర గంటలకు నామినేషన్ వేసుకోవాలని పోలీసులు అనుమతి ఇచ్చారన్నారన్నారు. నేను నామినేషన్ వేయడానికి ర్యాలీగా రావాలని అనుకున్నానని కానీ పోలీసులు ర్యాలీకి అనుమతి ఇవ్వలేదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పులివెందుల బహిరంగ సభలో వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో మా కుటుంబానికి ఎవరికి సంబంధం లేదని పేర్కొనడం హాస్యాస్పదమన్నారు. నీవు మైకు ఎవరికీ ఇవ్వకుండా నువ్వు మాట్లాడడం సరికాదన్నారు. మైకు ప్రజల చేతికి ఇచ్చి ఉంటే వైఎస్ వివేకానంద రెడ్డిని ఎవరు చంపారో ప్రజలే సమాధానం చెప్పి ఉండేవారన్నారు. ఏది ఏమైనా జగన్ పార్టీకి పతనం ప్రారంభమైందన వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదు అన్నారు.




# సీఎం గారు న్యాయం వైపు నిలవండి

వైయస్సార్ , వివేకా కష్టంతోనే పులివెందుల కంచుకోటగా మారింది

నా భర్తనైనా నిందితుడైతే అరెస్టు చేయండి

చిన్నపిల్లలకి చట్టసభలో పోటీ చేసే హక్కు లేదు

మీడియా సమావేశంలో వైఎస్ సునీత



పులివెందుల మన జనప్రగతి ఏప్రిల్ 25:-బీ
రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి న్యాయం వైపు నిలవాలని, వైయస్సార్కా వివే కష్టంతోనే పులివెందుల వైఎస్ కుటుంబం కి కంచుకోటగా మారిందని, నా భర్త రాజశేఖర్ రెడ్డి వివేక హత్య కేసులో అంతకుడైతే అరెస్టు చేయాలని, వైయస్ అవినాష్ రెడ్డి చిన్న పిల్లవాడు అంటున్నారు చట్టసభలకు పోటీ చేసే హక్కు లేదనీ మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి డాక్టర్ వైయస్ సునీత అన్నారు. గురువారం స్థానిక వివేక నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూదేశంలోనే అత్యున్నతమైన విచారణ వ్యవస్థ అయినా సిబిఐ హత్య కేసులో నిందితులను తెలిపితే నాకు నమ్మకం లేదని సీఎం చెప్పడం ఏమిటని అసలు ఎవరు చెబితే మీరు నమ్ముతారో చెప్పాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నామినేషన్ పత్రాలు దాఖలు చేయడానికి విచ్చేసిన సందర్భంగా జరిగిన బహిరంగ సభలో సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి పులివెందుల అంటే నమ్మకం ధైర్యం అభివృద్ధి నేను చెప్పారని ఇలా చెప్పగలిగే స్థితికి వచ్చారంటే 1978 నుంచ వైయస్ రాజశేఖర్ రెడ్డి వైయస్ వివేకానంద రెడ్డి శ్రమ కష్టం తోనేపులివెందుల నాడు కాంగ్రెస్ పార్టీకి కానీ నేడు వైఎస్ కుటుంబానికి కంచు కోటగా మారింది అన్నారు. వైయస్సార్ కోసం ఎమ్మెల్యే పదవిని మీకోసం ఎంపీ పదవీని త్యాగం చేసింది మరిచారన్నారు. ఇంత త్యాగమూర్తి వివేకానంద రెడ్డి పై చంపేంత ద్వేషం ఎందుకొచ్చిందో అర్థం కావడం లేదన్నారు. వివేకపై ఉన్న ద్వేషం ఈరోజు మీ మాటల్లో కనిపిస్తోందన్నారు. సిబిఐ పోలీస్ కోర్టుల మీద ఏమాత్రం మీకు గౌరవం ఉందా అని ప్రశ్నించారు. వివేక హత్య గురించి మాట్లాడవద్దని మీరే కేసు వేస్తారు మళ్ళీ కోర్టు తీర్పుని ధిక్కరించి మీరే మాట్లాడు తారన్నారు. బహిరంగ సభలో వివేకా హత్య గురించి,వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడాలని నాడు ఈ కేసులో సిబిఐ విచారణ కావాలని హైకోర్టులో కేసు వేసి మళ్లీ ఎందుకు విత్ డ్రా చేసుకున్నారోచెప్పాలన్నారు. వివేక మరణించిన తర్వాత ముఖ్యమంత్రి అయినా మీకు మా అమ్మ హత్య కేసులో ఎవరు నిందితులైన చివరికి నా భర్త రాజశేఖర్ రెడ్డి అయినా వారి అన్న శివ ప్రకాష్ రెడ్డి నైనా అరెస్టు చేయమని చెప్పిన మాట వాస్తవం కాదన్నారు. ఇప్పటికైనా వారి హస్తముంటే అరెస్టు చేయాలని మాకు కావాల్సింది వివేక హత్యకేసులో న్యాయం మాత్రమే అని అన్నారు. సిబిఐ చేయించింది అవినాష్ రెడ్డి అని చేసింది పలానా వారని చెప్పడం జరిగిందని కానీ నేడు సీఎం జగన్మోహన్ రెడ్డి అవినాష్ రెడ్డిని చిన్నపిల్లవాడని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. చిన్నపిల్లలు స్కూల్ కి వెళ్తారు కానీ చట్టసభలుకు వెళ్లారన్నారు. మన రాజ్యాంగం ఎంపీ కి పోటీ చేయాలంటే ఒక వయసు పరిమితి ఉందని ఎవరికంటే వారికి పోటీ చేసే దానికి లేదన్నారు. సిబిఐ నిందితులని తేల్చిన వారినే మీరు రక్షిస్తున్నారని దయచేసి వివేకా హత్య కేసులో న్యాయం జరిగేందుకు మీరు సహకరించాలని కోరారు. నాకు నా తండ్రి మరణం నుంచి నా వెంట సహకార అందిస్తున్నది షర్మిల నేనని షర్మిల కూడా వైయస్సార్ కూతురిని సొంత నీ చెల్లె అని మర్చిపోవద్దన్నారు. వివేక కోరికను తీర్చడం కోసమే షర్మిలకు తన మద్దతును ఇస్తున్నానని ఆమె అన్నారు. వివేక హత్య కేసులో ఇప్పటివరకు జరిగిన సంఘటనలపై చర్చించడానికి మీ సాక్షి ఛానల్ లోనే నేను లైవ్ డిబేట్ కు సిద్ధమని సీఎం గారు మీరు సిద్ధమని సవాల్ విసిరారు. ఇప్పటికైనా ప్రజలను న్యాయం వైపు నిలచి షర్మిలా కు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# ఆస్థి పన్ను మదింపు వ్యవహారం లో అక్రమాల పై విచారణ జరిపించాలని వినతి

శేరిలింగంపల్లి మన జన ప్రగతి ఏప్రిల్ 25:
ఆస్థి పన్ను మదింపు వ్యవహారం లో జరిగిన అక్రమాల పై విచారణ జరిపించాలని కోరుతూ సీపీఐ ఎం పార్టీ కార్యదర్శి శోభన్, కమిటీ మెంబర్ కొంగరి కృష్ణ లు జోనల్ కమిషనర్ స్నేహ శబరిష్ కు వినతి పత్రం అందజేశారు. సర్కిల్ 20 పరిధిలో డైమండ్ హిల్స్ మెయిన్ రోడ్ మీద గల ఓం మార్బుల్ లార్డ్స్ ఫర్నిచర్, కార్లంజ్, హ్యుందాయ్ షోరూం, ఉడిపి హెూటల్, హేల్సబ హెూటల్ మరియు ఇతర వాణిజ్య సంస్థల యొక్క ఆస్థి మదింపులో అక్రమాలు జరిగాయి.




ఉదాహరణకు లార్డ్స్ ఫర్నిచర్ వ్యాపారం సంస్థ సముదాయం దాదాపు 6000 ఎస్ ఎఫ్ టి పరిధిలో లో నడుస్తుంది, కానీ కేవలం 500 ఎస్ ఎఫ్ టి కి మాత్రమే పన్ను విధించారు. ఇలాంటివి ఇంకా ఎన్నో ఉన్నాయి. ఇలాంటి అక్రమాల వల్ల జి. హెచ్. ఎం సి కి రావలసిన కోట్ల రూపాయలు వ్యాపార సంస్థలు ఎగ్గొడుతున్నాయని పేర్కొన్నారు. డైమండ్ హిల్స్ లో నిర్మాణమైన వాణిజ్య సంస్థలు ప్రతిదీ అక్రమ నిర్మాణాలే. పన్ను వసూళ్లు కూడా సక్రమంగా లేవు దయచేసి ఇట్టి విషయం పై పూర్తి స్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

# కర్నూలు పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలకు నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ పార్టీ

కర్నూల్ మన జనప్రగతి ఏప్రిల్ 25:-కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే దేశం ఎంతో అభివృద్ధి చెందిందని, అలాంటి కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఎంతో ఆదరిస్తున్నారని పార్టీ జిల్లా అధ్యక్షుడు కే.బాబురావు అన్నారు. గురువారం కర్నూల్ పార్లమెంటు స్థానానికి రాంపుల్లయ్య యాదవ్, అసెంబ్లీ స్థానానికి షేక్. జిలాని భాషలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కార్యాలయం చేరుకొని అక్కడ జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సృజన, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి భార్గవ్ తేజ లకు నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్ర ద్వారా ప్రజల్లో చాలా మార్పు వచ్చిందన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని ఇదే ఆదరాభిమానాలు ఎన్నికల్లో చూపిస్తే మా పార్టీ అధికారంలోకి వస్తే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి గా భారతదేశాన్ని సస్యశ్యామలం చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు




# ప్రపంచ మలేరియా దినోత్సవం పై మహా ర్యాలీ

అనంతపురం బ్యూరో మన జనప్రగతి ఏప్రిల్ 25:-
అనంతపురం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల నుండి సప్తగిరి సర్కిల్ వరకు ప్రపంచ మలేరియా దినోత్సవము ను పురస్కరించుకొని గురువారం అవగాహనా ర్యాలీని నిర్వహించారు. ఈ మహా ర్యాలీని జిల్లా పరిషత్ ముఖ్య ప్రణాళిక అధికారిణి మైఖోమ్ నిదియా దేవి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో మలేరియా ప్రభావిత ప్రాంతాలను సమస్యాత్మక ప్రాంతాలుగా పరిగణించాలన్నారు.



# ముగిసిన నామినేషన్ల పర్వం.

**14 మంది అభ్యర్థులు 24 నామినేషన్ దాఖలు.**

పత్తికొండ మన జనప్రగతి ఏప్రిల్ 25:-
పత్తికొండ నియోజకవర్గం లో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నామినేషన్ల ప్రక్రియ మొదలు 25వ తేదీ నాటికి మొత్తం 14 మంది అభ్యర్థులకు గాను 24 నామినేషన్లు దాఖలు అయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయం వారు తెలిపారు. గురువారం నాటికి 14 నామినేషన్లు దాఖలు అయ్యాయని ఇందులో టిడిపి తరఫున కే ఈ. శ్యాం కుమార్, కేఈ హరిబాబు, వైసిపి తరఫున కంగాటి శ్రీదేవి, కంగాటి రామ్మోహన్, బిఎస్పీ తరఫున రాజేష్, బీసీవై తరఫున ఎం వెంకటేశ్వర్లు, ఇండియా కూటమి అభ్యర్థి తరపున రామచంద్రయ్య, వీరితోపాటు మిగిలిన ఇండిపెండెంట్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారన్నారు. 26వ తేదీన స్క్రూటినీ నిర్వహించి మిగిలిన వివరాలు తెలియజేస్తామన్నారు. నామినేషన్ ఉప సంహరణ కార్యక్రమం కూడా ఉంటుందని వాటి ఆధారంగా చివరికి మిగిలే అభ్యర్థులు ఎన్నికల పోటీల్లో ఉంటారని కార్యాలయ ప్రకటనలో తెలియజేశారు.

మన
జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి...
తెలుగు దినపత్రిక
26 -04-2024

# వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థిగా మెట్టు గోవిందరెడ్డి నామినేషన్ దాఖలు

బొమ్మనహాల్ మన జనప్రగతి ఏప్రిల్ 25:- రాయదుర్గం వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు.పార్టీ నాయకులతో కలిసి నామినేషన్ సెట్ తో పాటు పార్టీ బీఫాం పత్రాన్ని రిటర్నింగ్ అధికారి అందించారు.వేలాదిగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు,స్వచ్ఛందంగా తరలివచ్చిన వారికి ధన్యవాదాలు తెలియజేసిన మెట్టు,సాదాసీదాగా నామినేషన్ వేశారు,భారీ జన సందోహం మధ్య అత్యంత అటహాసంగా జరిగిన మెట్టు నామినేషన్ కార్యక్రమం,నామినేషన్ వేయడంతోనే 75 వేల పైచిలుకు మెజారిటీతో ఎమ్మెల్యే గా మెట్టు విజయం సాధించడం ఖాయం అంటున్న విశ్లేషకులు, ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాల వైఎస్ఆర్సిపి నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు,



# తాగు నీ(టి)చ రాజకీయాలు

## ఉరవకొండకు పట్టిన తాగునీటి దరిద్రం

ఉరవకొండ మన జనప్రగతి ఏప్రిల్ 25:-ఉరవకొండ పట్టణానికి తాగునీటి దరిద్రంపట్టిపీడిస్తోంది. ఆ ఇద్దరూ అధికారులు తాగునీటి దరిద్ర దేవతలుగా దర్శనమిస్తున్నారు. వేసవిలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా నెలకొంది. ఉరవకొండలో పట్టణ వాసుల దాహం కేకలు రాజకీయ నేతలకు వినిపించటం లేదని విమర్శలు ఉన్నాయి. దాహమో రామచంద్రా అన్న చందంగా ఉరవకొండ వాసుల పరిస్థితి దాపురించింది. అధికార ప్రతిపక్ష పార్టీల నాయకుల ఆర్భాటపు ప్రకటనలు మినహా నీటి పరిష్కారానికి పట్టణవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి విషయంలో నేతలు నీచ రాజకీయాలకు ఒడిగట్టటం ప్రజలను వేదనకు గురిచేస్తోంది అన్నీ ఉన్నా అల్లుడి నోట శని అన్న చందంగా మొత్తం పని భారం తాత్కాలిక ఉద్యోగులపై తాగునీటి వ్యవస్థ ఆధార పడాల్సి వస్తోంది. దీంతో తాత్కాలిక ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నారు. వారి గోడు ఎన్నిసార్లు అధికారుల ముందు నాయకుల ముందు వినిపించినా గాడిద ముందర హార్మోనియం వాయించిన చందంగా మారింది.

అధికార ప్రతిపక్ష పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు తరచూ పోటా పోటీలుగా అభివృద్ధి ప్రకటనలు జొ ప్పి స్తున్నారు. తాగునీటి విషయంలో వారు ఒరగ పెట్టిందేమీ లేదు. తాత్కాలిక ఉద్యోగులు సమ్మె బాట పడితే అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలి. కనీసం ట్యాంకర్లతో నీటి సరఫరా చేయాల్సిన బాధ్యత వారిపై ఉంది. ఆ దిశగా వారు అడుగులు వేయరు.



ఉరవకొండ వాసుల పరిస్థితి. సమస్య పరిష్కారానికి తగు మూలాలు అన్వేషించకపోవడం, పరిష్కార చరవ చూపకపోవడం తో దాహం కేకలు అటు అధికారులకు గానీ, ఇటు ప్రతిపక్ష నేతలకు గానీ వినిపించటం లేదు. చీమ చిట్టుక్కు మన్నా నాయకులకు చేరవేసే చోటామోటా నాయకులు, కార్యకర్తలు నీటి సమస్యను తేలేదా? తెచ్చిన సమస్యకు పరిష్కారం చూపటం లేదా అన్న విమర్శలు సర్వత్రా ఉన్నాయి. ఏది ఏమైనప్పటికీ సదుపాయాల్లో అతి ప్రధాన అంశమైన జలమే జీవం పై నాయకుల్లో కొరవైన చిత్తశుద్ధిని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.? శాశ్వత తాగునీటి పరిష్కారానికి చొరవ చూపే నాయకున్ని ఎన్నుకుంటామని ప్రజలు చెబుతున్నారు.శీ రామరెడ్డి తాగునీటి పథకానికి కోట్లు మంజూరు అయ్యాయని తరచూ నాయకులు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారు.ప్రభుత్వ పుణ్యకాల పరిమితి ముగుస్తున్నప్పటికీపథకం పూర్తి కాలేదు.

గత 15 రోజులుగాఉరవకొండ లో తాగునీటిని విడుదల చేయలేదు. ఆర్డబ్ల్యూఎస్ శాఖలో పనిచేస్తున్న తాత్కాలిక సిబ్బందికి జీతాలు పెంచలేదని, ఇవ్వలేదనివారు సమ్మె బాట దిగారు.ప్రతిసారి జీతాలు రాలేదని, పెంచలేదని సమ్మెబాట చేయటం వారు ఆరోపణలు గుప్పించటంసర్వ సాధారణమైంది.ఈ సాకులతో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు గురి చేయాల్సి వస్తోంది. ఇంజనీరింగ్ అధికారులు ఏనాడూ స్థానికంగా అందుబాటులో ఉండరు. వచ్చామా, వెళ్ళామా, జీతం పొందామా అన్న మూడు ముఖ్య సూత్రాలను వారు తూ.చ తప్పక పాటిస్తున్నారు. ఇక నీరు విడుదల విషయంలో సిబ్బంది అంతా మా ఇష్టం అన్న చందంగా మారుతుంది. ఏ ఏ ప్రాంతానికి ఎప్పుడు విడుదల చేస్తారో తెలపరు. సమ్మె చేస్తున్న పక్షంలో కనీసం దండోరా వేసి ప్రజలకు తెలపరు. ఉరవకొండ పట్టణానికి తాగునీటి దరిద్రం పట్టిపీడిస్తోందని ప్రజలు తూర్పారబట్టారు.పదో వార్డు ప్రజలపై వివక్ష - నీటి విడుదల విషయంలో పదో వార్డు ప్రజలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని కాలనీవాసులు ధ్వజమెత్తారు. వార్డులో సార్వత్రిక ఎన్నికల్లో మెజారిటీ రాలేదని అక్కస్సుతో ఇబ్బందుల పాలు చేస్తున్నారు. సరి కదా ప్రతిపక్ష పార్టీ సైతం నోరు మెదపరు.

ఈ వార్డులో వార్డు సభ్యునిపై అక్కసుతో అతన్ని పార్టీకి భారంగా భావించి, దూరంగా ఉంచారు. తద్వారా ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తూ నీటి వివక్షత విడుదల విషయంలో చూపిస్తున్నారు.

అధికార ప్రతిబిక్ష పార్టీల తీరు మారాలి. ప్రజల అవసరాలు తాగునీటి అవసరాలు తీర్చకుండా నిర్లక్ష్యం వహిస్తున్న నాయకులకు తాగునీటి అధికారులకు సిగ్గుందా? అని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. నీటి విడుదలలో నీచ రాజకీయాలు హర్షించరు? ఇప్పటికైనా ప్రజల అవసరాలు గుర్తించి తక్షణమే పరిష్కరించాలి. లేనిపక్షంలో ఎన్నికల ప్రచారానికి వస్తే తాము ఓట్ల తో ప్రజలు బుద్ధి చెబుతామని హెచ్చరికలు జారీ చేశారు.

# గుంతకల్లులో జన జాతరను తలపించిన వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై వెంకటరామిరెడ్డి నామినేషన్ ర్యాలీ

గుంతకల్లు మన జనప్రగతి ఏప్రిల్ 25:- వైసీపీ శ్రేణులు గురువారం గుంతకల్లు పట్టణంలో కదం తొక్కారు. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి నామినేషన్ సందర్భంగా భారీ ర్యాలీ జరిగింది. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.వెంకటరామరెడ్డి నామినేషన్ కార్యక్రమంకు ముందుగా పాత గుంతకల్లు లోని హజరత్ మస్తానయ్య స్వామి దర్గాలో ప్రత్యేక చదివింపులు జరిపారు. నియోజకవర్గం లోని మహిళలు వారికి స్వాగతించారు. మస్తానయ్య స్వామి దర్గా నుంచి భారీ ర్యాలీతో బయలుదేరిన ఎమ్మెల్యే అల్లుడు మంజునాథ్ రెడ్డి కూతురులు నైరుతి రెడ్డి, నిషిత రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్.భవాని, ఎన్.గాదిలింగేశ్వర బాబు ఈ ర్యాలీలో ప్రజలకు ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని కోరారు. జై జగన్, వన్స్ ఫర్ వైవిఆర్ నినాదాలతో గుంతకల్లు రహదారులు మారుమోగాయి. మండుటెండను సైతం లెక్కచేయకుండా నామినేషన్ కార్యక్రమానికి హాజరైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో గుంతకల్లు మెయిన్ రోడ్డు మీదుగా ఆర్ డి ఓ కార్యాలయం వరకు ర్యాలీ సాగింది. దీంతో గుంతకల్లు పట్టణంలోని రహదారులన్నీ వైసీపీ అభిమానులతో కిక్కిరిసాయి.ఆ తర్వాత ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి రిటర్నింగ్ అధికారి శ్రీనివాస రెడ్డికి నామినేషన్ పత్రాలు సమర్పించారు.మొత్తం మీదుగా ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి నామినేషన్ కార్యక్రమం జన జాతరను తలపించింది.





# వైసీపీ నుండి టీడీపీ లోకి భారీ చేరికలు

అనంతపురం బ్యూరో మన జనప్రగతి ఏప్రిల్ 25:- అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం పామిడి మండలం దేవరపల్లి, వంకరాజుకాల్వ, ఎదులపల్లి గ్రామం లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 200 కుటుంబాల సభ్యులు గురువారం టిడిపి పార్టీలో చేరారు. గుంతకల్లు నియోజకవర్గం కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరాం వారికి పార్టీ కండువా వేసి టిడిపి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నూతనంగా పార్టీలోకి చేరిన సభ్యులు మాట్లాడుతూ... 2019 ఎలక్షన్ లో జగన్మోహన్ రెడ్డి చెప్పిన మాయమాటలకు మోసపోయామని, రాష్ట్రంలో ఇప్పుడున్న పరిస్థితులలో చంద్రబాబు నాయుడు మన రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితే బాగుపడుతుందని ఉద్దేశంతో పార్టీలోకి చేరామన్నారు. రాష్ట్ర అభివృద్ధి చెందాలన్నా, నిరుద్యోగి యువత, మహిళలకు, రైతులు అభివృద్ధి చెందాలన్నా చంద్రబాబు నాయుడు వస్తే బాగుంటుందన్నారు. గుంతకల్లుకూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ... నియోజకవర్గ అభివృద్ధిలో నేను ముందుంటానన్నారు. అలాగే మీకు ఏ సమస్య వచ్చినా తనకు తెలియజేయాలని మీకు తోడుగా నేనుంటానన్నారు. కొన్ని గ్రామాలలో నీటి సమస్య ఉందని అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తానని అన్నారు. వచ్చే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్ ముసల్ రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రమేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జ్ ఆదినారాయణ, జనసేన మండలకన్వీనర్ ధనుంజయ, గుత్తి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ చౌదరి,రాజేష్ నాయక్, ఆనంద్ బాబు, వెంకటేష్, దాసు పాళ్యం నారాయణ స్వామి, ఎద్దులపల్లి ఎంపీటీసీ విజయ్ కుమార్, సత్యనారాయణ, గీత వెంకటరామిరెడ్డి, పాళ్యం తిమ్మప్ప టిడిపి,బీజేపీ, జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పాలకుల వైఫల్యమా.. అధికారుల నిర్లక్ష్యమా..

## పామిడిలో అభివృద్ధి ఎక్కడ
## అపరిశుభ్రతతో పామిడి దర్శనం

అనంతపురం బ్యూరో మన జనప్రగతి ఏప్రిల్ 25:- అనంతపురం జిల్లా పామిడి పట్టణం అంటే వస్త్ర పరిశ్రమలో రెండవ ముంబాయిగా పేరుగాంచింది. ఇతర ప్రాంతాల నుండి వచ్చే వ్యాపారస్తులు పామిడికి రావాలంటే ఇబ్బంది పడుతున్నారు. పామిడికి వచ్చే వ్యాపారస్తులు, ప్రజలు అసహనానికి గురవుతున్నారని ఇక్కడ ఉన్న వ్యాపారస్తులు అంటున్నారు. పామిడిలో ఎక్కడ చుసిన దూర్వసనతో ముక్కున వేలు వేసుకొని వెళ్తున్నారు. క్రమశిక్షణా రాహిత్యానికి పామిడి పరాకాష్టకు చేరుకుంది. క్రమశిక్షణ పాటించకుండా, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తున్న వైనంపై ఇతర ప్రాంతాల నుంచి వచ్చేవారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రద్దీప్రదేశాలలో అపరిశుభ్రత:- పామిడి లో ఎక్కువుగా జనం రద్దీగా తిరిగే ప్రదేశంలో పోలీస్ స్టేషన్, బస్టాండ్, భోగేశ్వర దేవాలయం వెళ్ళే ప్రదేశాలలో కలవలలో చెత్తతో నిండి దూర్వసనతో వెదజల్లుతూ కనిపిస్తాయి. ప్రజలు రోజు తిరిగే ప్రదేశాలలోనే ఇలా ఉంటే పట్టణంలోని కాలనీలలో ఎలా ఉంటుందోనని చూపాపరులు అంటున్నారు. పట్టణ వాసులు ఎన్నో సార్లు అధికారులకు, నాయకులకు మోర పెట్టుకున్న పాటించుకోలేదని ఆవేదన చెందుతున్నారు. ట్రాఫిక్ తో కష్టాలు ఉదయం, సాయంకాలమే కాకుండా ఎప్పుడు బయటకు రావాలన్న ట్రాఫిక్ తో ప్రజలు ఇబంధులు పడుతున్నారు. ఎక్కడ పడితే అక్కడ ఆటోలు, తోపుడు బండ్లు, టు వీలర్ వాహనాలు నిలపడం తో ట్రాఫిక్ స్తంభించి రాకపోకలకు ప్రజలు, విద్యార్థులు, బస్సు డ్రైవర్లు ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్ని బస్సులు పామిడి లోకి రావాలంటేనే భయపడుతున్నారు. నాయకులు ఎన్నికల ముందు ప్రచారం లో పామిడి అభివృద్ధి లో ముందుంటామని హామీలు ఇస్తారు. ఎన్నికలు అయిపోయిన తర్వాత గెలిచి తరువాత ఇచ్చిన మాటను మరిచిపోతున్నారో లేక ఇక్కడ ఉన్న కొద్ది మంది స్వార్థపరుల కోసం మరిచారో తెలియదని పట్టణ ప్రజలు అంటున్నారు. లేక అధికారుల నిర్లక్ష్యంమో అధికారంలోకి వచ్చిన నాయకుల మాటలు విని పామిడి అభివృద్ధి చెందలేదో అర్థం కాలేదని పట్టణవాసులు ఆలోచనలో పడ్డారు. వచ్చే ఎన్నికలలో అయినా పామిడిని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే నాయకుని ఎన్నుకోవాలని ప్రజలు అనుకుంటున్నారు. పామిడి అభివృద్ధి కోసం ఏ నాయకుడు హామీ ఇస్తాడో చూడాలి.



# ముస్లిం మైనార్టీ సోదరుల ఆత్మీయ సమ్మేళనం

**హాజరైన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి**

యాడికి మన జనప్రగతి ఏప్రిల్ 25 :- యాడికి మండల కేంద్రంలోని స్థానిక నారాయణ స్వామి కాలనీ నందు మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు అధ్యక్షతన ముస్లిం మైనార్టీ సోదరులు షాషావలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి తాడిపత్రి శాసనసభ్యులు కేతిరెడ్డి పెద్దారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు అనంతరం ముస్లిం మైనార్టీ సోదరులు మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో మా ముస్లిం మైనార్టీ సోదరుల మద్దతు కేతిరెడ్డి పెద్దారెడ్డి కి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వనున్నట్లు వారందరూ తెలియజేశారు. మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున హాజరైనటువంటి ముస్లిం మైనార్టీ సంఘాలు మత పెద్దలు అందరూ ముక్తకంఠంతో వైయస్సార్ కాంగ్రెస్ కి మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, ముస్లిం మైనారిటీ సోదర, సోదరీమణులు పెద్ద సంఖ్యలో హాజరై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపడం జరిగింది



ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాల రమేష్ బాబు, మాజీ జ ్ డ ి ్ర ట ి ి వెంకటరామిరెడ్డి, జెసిఎస్ ఇంచార్జ్ శివప్రసాద్, తదితర నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆదరించండి మరింత అభివృద్ధి చేస్తా.మెట్టు గోవిందరెడ్డి

**పార్ట్ టైం కాలువ శ్రీనివాసులకు కు ఓటుతో బుద్ధి చెప్పండి**
**మెట్టు గోవిందరెడ్డి**

బొమ్మనహాల్ మన జనప్రగతి ఏప్రిల్ 25:- ఐదేళ్ల వైఎస్సాఆర్సీపీ పాలనలో రాయదుర్గం నియోజకవర్గాన్ని గతంలో ఎన్నాడు లేని విధంగా ఎంతో అభివృద్ధి చేశామని వేల కోట్లతో సంక్షేమ పథకాల ద్వారా, మరో వెయ్యి కోట్లు అభివృద్ధి పనుల ద్వారా చేపట్టామని నియోజకవర్గానికి కొన్ని కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసిందని రాయదుర్గం వైఎస్సాఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. గురువారం రాయదుర్గం లో వైఎస్సాఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మెట్టు గోవిందరెడ్డి తన నామినేషన్ ను అట్టహాసంగా దాఖలు చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా నామినేషన్ కు వేలాదిగా జనం తరలిరావడంతో ప్రధాన రహదారులన్నీ జనంతో కిక్కిరిశాయి. మండుటెండలను సైతం లెక్కచేయకుండా ప్రజలు ఉత్సహంతో ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి ఆయన తనయుడు యువనేత మెట్టు విశ్వనాథ్ రెడ్డిలకు అభివాదం చేస్తు కదిలారు, రాయదుర్గం తహసీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి నామినేషన్ పత్రాలను అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అందజేశారు. అనంతరం. ఏర్పాటు చేసిన బహిరంగ సభను ఉద్దేశించి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ గత 5 సంవత్సరాలు పాటు ఎమ్మెల్యేగా,మంత్రి గా పనిచేసిన కాలువ శ్రీనివాసులు రాయదుర్గం నియోజకవర్గ సమస్యలు గురించి ఒక్కరోజు పట్టించుకోలేదని,కనీసం నియోజకవర్గ సమస్యల పై ముఖ్యమంత్రికి అర్జీ కూడా ఇచ్చిన పాపాన పోలేదన్నారు. కాలువ కేవలం ప్రజలను మభ్యపెట్టడం, దోచుకోవడం, వంటి వి ప్రయత్నం చేశాడన్నారు. గెలిచిన త ౦ ా ్ర త హైదరాబాద్, విజయవాడకే పరిమితం అయ్యారని విమర్శించారు. ఈసారి ఎన్నికల్లో ఈ పార్ట్ టైం కాలువ కు గట్టిగా బుద్ధి చెప్పబోతున్నారని తెలిపారు. ఐదేళ్లలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంస్కరణలు ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. యువనేత మెట్టు విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలను మరోసారి మభ్యపెట్టి గెలిచే ప్రయత్నం చేస్తున్న అతడిని ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని మరోసారి పార్ట్ టైం కాలువ తమ వద్దు అని కాలువ గట్టిగా బుద్ధి చెప్పబోతున్నారని తెలిపారు. కాలువ కు ఇవే చివరి ఎన్నికలని పేర్కొన్నారు. మే13 న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తు కే మీ అమూల్యమైన ఓటు వేసి మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి,ఎంపీ గా శంకర్నారాయణ,ఎమ్మెల్యే అభ్యర్థిగా మెట్టు గోవిందరెడ్డి భారీ మోజార్టీతో గెలిపించాలని యువనేత మెట్టు విశ్వనాథ్ రెడ్డి పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో రాయదుర్గం నియోజకవర్గం లో ఉన్న ఐదు మండలాల వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ

ఉరవకొండ మన జనప్రగతి ఏప్రిల్ 25:- రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ జరుగుతుందని ఉరవకొండ నియోజకవర్గం అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి తెలిపారు. జీడిపల్లి గ్రామంలో గురువారం స్థానిక కాంగ్రెస్ %ు% సీపీఎం నాయకులతో కలిసి మధుసూదన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ జరుగుతుందని, అదనంగా ప్రత్యేక హెూదా సాధించాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్యాళ్ళ శివ ప్రసాద్ తదితరులు ఉన్నారు

# పార్లమెంట్ అధ్యక్షునికి శుభాకాంక్షలు

అనంతపురం బ్యూరో మన జనప్రగతి ఏప్రిల్ 25:- తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు బుధవారం అనంతపురం పార్లమెంట్ అధ్యక్షునిగా గుంతకల్లు నియోజకవర్గం గుత్తి పట్టణానికి చెందిన వెంకటశివ యాదవ్ పేరును ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా, నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గురువారం వెంకటశివ యాదవ్ స్వగృహం కు చేరుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటశివ యాదవ్ మాట్లాడుతూ... పార్లమెంట్ పరిధిలోని ప్రతి అసెంబ్లీ లో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు



# వైఎస్ఆర్సిపి నుంచి తెలుగుదేశం పార్టీ లోకి వలసలు

రామాపురం మన జనప్రగతి ఏప్రిల్ 25:- మండలంలోని చిట్లూరు పంచాయతీ పాలన్న గారి పల్లెకు చెందిన వైసీపీ పార్టీ ముఖ్య నాయకుడు ఉమ్మడి జిల్లా వైసిపి ప్రధాన కార్యదర్శి రాచపల్లి ధర్మారెడ్డి, డీలర్ రమేష్ . మాలపల్లి కి చెందిన వార్డ్ నెంబర్ రాములమ్మ వారి అనుచరుల ఆధ్వర్యంలో 100 కుటుంబాలు వైఎస్ఆర్సిపి పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీ లోకి గురువారం రాయచోటి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో టిడిపి పార్టీలో చేరారు. తెలుగుదేశం పార్టీ చేరిన వారిలో కడప ఉమ్మడి జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి రాచపల్లి ధర్మారెడ్డి రాజంపేట రెడ్డిగాఫూర్ అన్వర్ కాసిం కాసు, సర్దార్ షాన్ భాష మరో కొంతమంది చెందిన డీలర్ రమేష్ వాడి నెంబర్ రాములమ్మ మరో కుటుంబాలు వారిని తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా రాంపసాదిరెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాచపల్లి ధర్మారెడ్డి స్వగృహంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు బాబు సార్వత్రిక ఎన్నికల్లో రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని ఉమ్మడి బిజెపి రాజంపేట ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన వారికి వారిని అభ్యసించారు. తాము అధికారంలోకి వస్తే పతి కార్యకర్తకు ప్రతి నిరుపేద కుటుంబాలకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మాజీ జెడ్పిటిసి నాగ సుబ్బారెడ్డి. పార్టీ ప్రధాన కార్యదర్శి గాజుల కాదర్ భాష. నర్సారెడ్డి. మధనమోహన్ రెడ్డి. తెలుగుదేశం పార్టీ నాయకులు రాచపల్లి సాయి కుమార్ రెడ్డి. సురేంద్ర నాథ్ రెడ్డి. దేవదర్శన్ రెడ్డి. చిన్న కృష్ణారెడ్డి . యోగాంజనేయరెడ్డి జయరామిరెడ్డి. ప్రభాకర్. రామకృష్ణగౌడ్. వలి.టిడిపి జనసేన. బిజెపి.. పార్టీల ఉమ్మడి కార్యకర్తలు పెద్ద ఎత్తున. పాల్గొన్నారు.



# ప్రతి పల్లెలో జగనన్న రాజ్యానికి జనం జయహెూ

**మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డి**

రామాపురం మన జనప్రగతి ఏప్రిల్ 25:- జగనన్న రాజ్యానికి మళ్లీ జయహెూ అనే నినాదంతో ప్రజలు పెద్ద ఎత్తున అభిమానం చూపుతున్నారని ఈ అభిమానానికి నేను ఎంతగానో రుణపడి ఉంటారని లక్కిరెడ్డిపల్లె మాజీ శాసనసభ్యులు గడికోట మోహన్ రెడ్డి అన్నారుమండ 'లంలోని సుద్దమల్ల గ్రామంలో గురువారం మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మా ట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి అనేక సంక్షేమ పథకాలు చేపట్టారని ప్రజలందరూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలన్నీ దాదాపుగా పూర్తి చేశాడని రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తున్నదని చెప్పారు సంక్షేమ పథకాలు ప్రతి ఇంట చేరాయని రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యుడు శ్రీకాంత్ రెడ్డి, సోదరుడు సందీప్ రెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ విశ్వనాథరెడ్డి, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ జనార్ధన్ రెడ్డి, ఇండియన్ గ్యాస్ అధినేత సి వి సుబ్బారెడ్డి, జడ్పిటిసి సభ్యుడు రమణ . కనపర్తి చెన్నారెడ్డి. ప్రశాంత్ రెడ్డి, పెద్ద రెడ్డి, శ్రీ శివాని స్కూల్ కరస్పాండెంట్ నాగేందర్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



# జిల్లాలో టీడీపీకి బిగ్ షాక్.. సీఎం జగన్ సమక్షంలో చేరిన సీనియర్ నేత



పులివెందుల మన జనప్రగతి ఏప్రిల్ 25:- కడపలో టీడీపీకి మరో షాక్ తగిలింది. తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత, కమలాపురం మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి వైఎస్సార్‌సీపీ లో చేరారు. ఏపీలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. గతంలో కూటమిలో సీట్ల సర్దుబాటులో భంగపడ్డ నేతలందరూ టీడీపీ, జనసేనను వీడి సీఎం జగన్ పార్టీలో చేరారు. మేమంతా సిద్ధం బస్సు యాత్రలో దాదాపు 220పై చిలుకు నాయకులు కూటమి పార్టీల నుంచి వైసీపీలోకి చేరారు. ఇదే సీన్ గురువారం పులివెందులలో చోటు చేసుకుంది. నామినేషన్ వేయడానికి వెళ్లిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో మాజీ ఎమ్మెల్యే, కడప జిల్లాలో కీలక నేత వీరశివారెడ్డి వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకున్నారు. అనంతరం ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్?లో సంక్షేమ పథకాల్ని సీఎం జగన్ నేరుగా లబ్ధిదారుల ఇళ్లకే అందిస్తున్నా రన్నారు. ఆ సంక్షేమ పథకాల్ని చూసి, సీఎం జగన్ చేసే మంచిపనికి ఆకర్షితుడినయ్యానన్నా రు. అందుకే గురువారం సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్‌సీపీ లో చేరానన్నారు. ఇప్పటి వరకు సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే మళ్లీ వైఎస్ జగన్ ముఖ్యమంత్రి కావాలని చెప్పారు. వైఎస్సార్‌సీపీ తన సేవల్ని ఎలా ఉపయోగించుకున్నా తప్పకుండా నా బాధ్యతలను విధేయతతో నిర్వహిస్తానన్నారు. ప్రతిపక్షనేత చంద్రబాబు వల్ల ఏపీకి ప్రయోజనం లేదని విమర్శించారు. ఉమ్మడి కడప జిల్లాలో టీడీపీకి ఒక్క సీటు కూడా రాదని జోస్యం చెప్పారు. ఏపీలో మళ్లీ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే గత నెలలో టీడీపీ సీనియర్ నేత సతీష్ రెడ్డి కూడా వైసీపీలో చేరారు. వైఎస్ఆర్ ఉన్నప్పటి నుంచి సతీష్ రెడ్డికి, వైఎస్ కుటుంబానికి రాజకీయ వైరం కొనసాగుతూనే ఉండేది. గతంలో రెండు సార్లు పులివెందులలో సీఎం జగన్?కు ప్రత్యర్థిగా టీడీపీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా సతీష్ రెడ్డి బరిలో నిలిచేవారు. ఇంతటి సీనియర్ నేతలు టీడీపీని వీడి వైఎస్ఆర్సీపీలో చేరడం జిల్లా

PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174